# సమగ్ర శిక్షా అభియాన్

## వృత్యంతర శిక్షణా కార్యక్రమము 2018-19

## సెకండరీ ఉపాధ్యాయ శిక్షణా మార్గదర్శి

## జీవశాస్త్రం

**రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణామండలి,**

**హైదరాబాద్, తెలంగాణ.**

SCERT TELANGANA

SCERT TELANGANA

# ముందుమాట

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తరువాత స్థానిక పరిస్థితులను, అవసరాలను దృష్టిలో ఉంచుకొని నూతన పాఠ్యపుస్తకాలను తయారుచేసుకున్నాం. అవి బోధనలో నూతన విప్లవానికి నాంది పలికాయి. ఉపాధ్యాయ కేంద్రీకృతంగా సాగిన బోధన విద్యార్థి కేంద్రీకృతంగా మారింది. ఉపాధ్యాయుల బోధన – విద్యార్థి అభ్యసనంగా పరిణమించింది.

ఈ మధ్యకాలంలో NCERT 3, 5, 8, 10 తరగతుల విద్యార్థులకు NAS పరీక్ష నిర్వహించారు. వాటిలో ప్రధానంగా ధారాళంగా చదువటం, అర్థం చేసుకొని ప్రతిస్పందించడం, పదజాలసామర్థ్యం... మొదలైన అంశాలను పరీక్షించారు. వాటి ఫలితాలు మనందరికీ తెలిసినవే. మరింత ఉత్తమమైన ఫలితాలు సాధించడానికి లోతైన అవగాహన, శిక్షణ అవసరమున్నది. అందుకోసం ఈ వేదిక ఉపయోగపడుతుంది. అంతేగాక తరగతుల వారీగా సాధించాల్సిన అభ్యసన ఫలితాల (Learning Outcomes) ను NCERT ప్రతి రాష్ట్రానికి చేరవేసింది. వాటి మీద ముఖ్యంగా ఈ శిక్షణా కార్యక్రమంలో దృష్టిసారించాల్సి ఉంది.

ఈ మార్పులకు అనుగుణంగా ఉపాధ్యాయులు సంసిద్ధులు కావలసిఉన్నది. తమ వ్యూహాలను మార్చుకోవలసి ఉన్నది. అందుకవసరమైన విషయసేకరణకు, భావవినిమయానికి, నైపుణ్యసాధనకు ఒక వేదిక కావలసి ఉన్నది. దానికోసం ఏర్పాటు చేయబడిందే ఈ శిక్షణా కార్యక్రమం.

ఐదు రోజుల శిక్షణాకార్యక్రమంలో రోజువారీగా కాలాంశం వారీగా నిర్వహించే అంశాల విషయ వివరణ, వ్యూహం ఈ శిక్షణా మార్గదర్శిలో పొందుపరచడం జరిగింది. ఇవి అనంతరస్థాయిలో శిక్షణనివ్వడంలో తోడ్పడడమే కాకుండా, తరగతి గదిలో అమలుపరచడానికి కూడా ఉపయుక్తంగా ఉంటుందని ఆశిస్తున్నాం.

**– సంచాలకులు**

SCERT TELANGANA

# జీవశాస్త్రం - ఉపాధ్యాయ శిక్షణామార్గదర్శి

# రూపకల్పనలో పాల్గొన్నవారు

డా॥ బి. రాజ్‌కుమార్, విశ్రాంత ఆచార్యులు, ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్.

డా॥ ఎమ్. మోహన్‌రావు, విశ్రాంత ఆచార్యులు, ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్.

శ్రీ ఇ. డి. మధుసూధన్ రెడ్డి, ఎస్.ఏ., జీవశాస్త్రం, జి.ప.ఉ.పా. (బాహర్‌పేట్) కోసి, మహబూబ్‌నగర్ జిల్లా.

శ్రీ మాణిక్యా రెడ్డి, ఎస్.ఏ., జీవశాస్త్రం, ప్ర.నూ.ఉ.పా. సదాశివపేట, సంగారెడ్డి జిల్లా.

శ్రీ సంజీవ్ కుమార్, ఎస్.ఏ., జీవశాస్త్రం, జి.ప.ఉ.పా. అభంగపట్టణం, నిజామాబాద్ జిల్లా.

శ్రీ పి. ప్రభాకర్ రెడ్డి, ఎస్.ఏ., జీవశాస్త్రం, జి.ప.సె.పా. ఎమ్.జె.పల్లి, ఖమ్మం జిల్లా.

శ్రీ జి. శ్యామ్ సుందర్, ఎస్.ఏ., జీవశాస్త్రం, జి.ప.ఉ.పా. చెట్లపోతారం, సంగారెడ్డి జిల్లా.

శ్రీమతి మాలతిబాయ్, ఎస్.ఏ., జీవశాస్త్రం, ప్ర.ఉ.పా.(బాలుర) కలాసిగూడ, హైదరాబాద్ జిల్లా.

శ్రీమతి పావని, ఎస్.ఏ., జీవశాస్త్రం, జి.ప.ఉ.పా. రాయదుర్గం, రంగారెడ్డి జిల్లా.

శ్రీ సిహెచ్. క్రిష్ణ, ఎస్.ఏ., జీవశాస్త్రం, జి.ప.ఉ.పా. స్టేషన్ ఘన్‌పూర్, జనగాం జిల్లా.

శ్రీమతి పి. సరిత, ఎస్.ఏ., జీవశాస్త్రం, జి.ప.ఉ.పా. కొంపల్లి, నల్గొండ జిల్లా.

శ్రీమతి ఎమ్. పవిత్ర, ఎస్.ఏ., జీవశాస్త్రం, జి.ప.ఉ.పా. గడ్డిపల్లి, సూర్యాపేట జిల్లా.

శ్రీమతి జె. ప్రసన్న, పి.జి.టి., జంతుశాస్త్రం, టి.ఎస్.ఎమ్.ఎస్. మునగాల, సూర్యాపేట జిల్లా.

శ్రీమతి ఐ. కరుణశ్రీ, ఎస్.ఎ., ఎస్.సి.ఇ.ఆర్.టి., హైదరాబాద్.

**సలహా, సమన్వయకర్తలు**

డా॥ పి.రేవతి రెడ్డి,
ఎస్.సి.ఇ.ఆర్.టి.,
హైదరాబాద్.

శ్రీమతి ఎమ్.దీపిక, ఉపన్యాసకురాలు,
రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణామండలి
హైదరాబాద్.

శ్రీ హెచ్.నరేందర్‌రావు ఖత్రి,
కన్సల్టెంటర్, ఎస్.సి.ఇ.ఆర్.టి.
హైదరాబాద్.

**ప్రధాన సలహాదారులు**

శ్రీమతి బి. శేషుకుమారి,
సంచాలకులు, ఎస్.సి.ఇ.ఆర్.టి.
హైదరాబాద్.

శ్రీ టి. విజయకుమార్,
సంచాలకులు, పాఠశాల విద్య,
తెలంగాణ.

SCERT TELANGANA

# విషయ సూచిక


| క్రమ సంఖ్య | విషయం | పేజి |
|---|---|---|
| I | అభ్యసన ఫలితాలు | 5 |
| II | ఎస్.ఎ.ఎస్. ఫలితాలు - విశ్లేషణ | 18 |
| III | ప్రాజెక్టు పనులు | 30 |
| IV | దృష్టాంతాలు (Exemplars) | 41 |
| V | విషయాంశాలు | 63 |
| VI | తప్పనిసరి బోధనాంశంగా తెలుగు అమలు | 77 |
| VII | బాలలపై లైంగిక వేధింపులు - ప్రశ్నోత్తరాల ద్వారా అవగాహనాకల్పన | 82 |


SCERT TELANGANA

## కోర్సు లక్ష్యాలు

- తరగతి వారీగా పాఠ్యాంశాలలో అభ్యసన ఫలితాలను గుర్తించుట.
- అభ్యసన ఫలితాలు సాధించటానికి అనుసరించాల్సిన బోధనాభ్యసన వ్యూహాలపై అవగాహన కల్పించుట.
- అభ్యసన ఫలితాలను మదింపుచేసే విధానంపై అవగాహన.
- అభ్యసన ఫలితాల ఆధారంగా మూల్యాంకన ప్రశ్నలు తయారుచేయుట.
- అభ్యసనలోని అంతరాలను నివారించుటకు రెమెడియల్ బోధనపై అవగాహన కల్పించుట.
- గత సంవత్సరం నిర్వహించిన NAS సర్వే ఫలితాలను విశ్లేషించుట.
- అభ్యసన ఫలితాలు సాధించటానికి బోధనాభ్యసన వ్యూహానికి సంబంధించిన మాదిరి దృష్టాంతాలను ప్రదర్శించుట.
- ప్రాజెక్టు పనుల నిర్వహణపై అవగాహన కల్పించుట.
- 6–10 తరగతులలో బోధన మెరుగుదలకు సరళత అవసరమైన విషయాంశాలను వివరించుట.

SCERT TELANGANA

# I. అభ్యసన ఫలితాలు

బడిఈడు పిల్లలందరు బడిలో ఉండాలి. వారు వయస్సుకు తగ్గ తరగతిలో ఉండి ఆ తరగతికి చెందిన సామర్థ్యాలను సాధించగలగాలి. పిల్లలు తరగతికి చెందిన సామర్థ్యాలు సాధింపచేసే బాధ్యత పాఠశాలదే. తరగతి సామర్థ్యాలను నిర్ధారించుకోడానికి ఆ సబ్జెక్ట్ స్వభావానికి అనుగుణంగా పిల్లల స్థాయి ఆధారంగా సాధించాల్సిన సామర్థ్యాలను రూపొందించారు. వీటి ఆధారంగా పాఠ్య పుస్తకాల రూపకల్పన జరిగింది. పరీక్షల విధానంలో కూడా సమూలమైన మార్పులు చోటు చేసుకున్నాయి. ఈ మధ్య కాలంలో జాతీయ స్థాయిలో తరగతి వారిగా సబ్జెక్టు వారీగా అభ్యసన ఫలితాలను రూపొందించడం జరిగింది. వీటికి మన రాష్ట్రంలో రూపొందించిన విద్యా ప్రమాణాలతో పోల్చి చూడడం జరిగింది. వాటిలోని అంశాలను పరిగణనలోకి తీసుకొని అభ్యసన ఫలితాలను స్థిరీకరించడం జరిగింది. ఇవి పాఠశాల విద్యా వ్యవస్థకు దిక్సూచిలాంటివి. వీటిని మన పాఠ్య పుస్తకాలలో కూడా చేర్చడం జరిగింది.

తరగతి గదిలో ఏం బోధించాలో పాఠ్యపుస్తకంలో ఉంటుంది. ఎలా బోధించాలో ఉపాధ్యాయ శిక్షణలో తెలుసుకుంటారు. ఎందుకు బోధించాలన్నది తెలిపేదే అభ్యసన ఫలితం. ఇవి ప్రతి పాఠ్యాంశంలో ఆశించే ఫలితాలు. విద్యా సంవత్సరం చివరి వరకు వీటిని సాధించడమే ఉపాధ్యాయుల కర్తవ్యం. వీటికి అనుగుణంగానే మనం వార్షిక ప్రణాళికలు, పాఠ్య ప్రణాళికలు రూపొందించి అవసరమైన సామాగ్రిని తయారుచేసుకొని బోధనాభ్యసన ప్రక్రియ నిర్వహించాలి. వీటి ఆధారంగానే ప్రశ్న పత్రాలను రూపొందించుకొని మూల్యాంకనం చేయాలి.

**విజ్ఞానశాస్త్ర బోధన ఏఏ లక్ష్యాల సాధన కోసం జరగాలో పరిశీలిద్దాం :**

1) పిల్లలు ఆలోచనాపరులుగా మారడం, తార్కిక ఆలోచన ద్వారా తమకు ఎదురైన సమస్యలను పరిష్కరించుకోవడం.

2) ప్రతి విషయాన్ని, సందర్భాన్ని హేతుబద్ధంగా ఆలోచించి నిర్ణయం తీసుకోవడం.

3) విజ్ఞానశాస్త్ర జ్ఞానాన్ని నిజజీవితంలో వినియోగించుకోవడం.

4) సమాజంలోని మూఢ నమ్మకాలను పారద్రోలడం.

5) ప్రకృతి జీవనానికి ఆధారం, దానిని కాపాడే పాత్రను పోషించడం.

6) అభివృద్ధి చెందుతున్న శాస్త్ర-సాంకేతిక పరిశోధన రంగాలపై ఆసక్తిని పెంచుకోవడం.

7) జీవ వైవిధ్యం పట్ల అవగాహన కలిగి ఉండడం, జీవకోటిని కాపాడాలనే స్పృహ కలిగి ఉండడం.

**అభ్యసన ఫలితాలు - బోధనాభ్యసన వ్యూహాలు :**

విజ్ఞానశాస్త్రం యొక్క ప్రాథమిక లక్షణం శాస్త్రీయ విచారణ, అన్వేషణ. ఈ రెండు విజ్ఞానశాస్త్ర బోధనకు ఆధారం కావాలి. విజ్ఞానశాస్త్ర అంశాలు అవగాహన పొందితే ఒక విషయానికి సంబంధించిన జ్ఞానం, అవగాహన కలిగి లోతైన విచారణ చేయడం ద్వారా నిజమైన అనుభవాన్ని పొందుతారు. ఉపాధ్యాయులుగా ప్రతి విషయాన్ని జిజ్ఞాసతో పరీక్షించి, అనేక సందేహాలతో ప్రశ్నలువేసి పిల్లలకు విజ్ఞానశాస్త్రం బోధించాలి అంటే వారిని అనేక బోధనాభ్యసన కృత్యాలలో పాల్గొనేలా చేయాలి. విజ్ఞానశాస్త్రం ఒక జ్ఞానభండారం కాదు, విజ్ఞానాన్ని అభివృద్ధిపరిచే ఒక పద్ధతి. ఏదైనా సమస్య ఉత్పన్నమైనప్పుడు పరికల్పనచేసి దానిని పరీక్షించడానికి ప్రయోగాలు నిర్వహిస్తూ ఫలితాలను బేరీజు వేస్తూ సాగే క్రమబద్ధమైన విచారణే విజ్ఞానశాస్త్రం. అందువల్ల తరగతి గదిలో చేసే ప్రయోగాలు, కృత్యాలు పిల్లల్లో జిజ్ఞాసను పెంచే విధంగాను ప్రశ్నలు అడిగి పరిశీలనలుచేసి చర్చించి ప్రజాస్వామ్యపద్ధతిలో నిర్ణయాలు తీసుకునే విధంగా ఉండాలి.

**అభ్యసన ఫలితాలు - నేపథ్యం :**

- ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టం - 2009 (ఆర్.టి.ఇ.-2009) తరగతి వారీగా అభ్యసన ఫలితాలను అభివృద్ధిపరచాలని నిర్దేశించింది.

SCERT TELANGANA

- జాతీయ విద్యాప్రణాళిక చట్రం-2005 (ఎన్.సి.ఎఫ్.-2005) అభ్యసనం అనేది నిరంతరం కొనసాగాలని పునరుద్ఘాటించారు.
- జాతీయసాధన సర్వే (ఎన్.ఎ.ఎస్.) ఫలితాలు మెజారిటి విద్యార్థులు తరగతి స్థాయిలలో లేరని చూపిస్తున్నాయి.

భారతదేశ విద్యాచరిత్రలో జాతీయ విద్యావిధానం మొట్టమొదటిసారిగా 1986లో పిల్లలు కనీస అభ్యసన స్థాయిలను పొందాలని నిర్దేశించినది. 1992లో ప్రాథమిక స్థాయిలో తరగతి వారిగా సాధించాల్సిన కనీస సామర్థ్యాలను కనీస అభ్యసన స్థాయిలు (Minmum Learning Levels- MLL) పేరిట రూపొందించడం జరిగినది. 2013లో అభ్యసన సూచికలు (LINDICS - Learning Indicators) రూపొందించి, అభ్యసన ఫలితాలను మరియు బోధనాభ్యసన వ్యూహాలను నిర్దేశించడం జరిగింది.

### అభ్యసన ఫలితాలు - ఎందుకు?

పాఠశాల విద్యా వ్యవస్థలో సమాచారాన్ని నేరుగా అందించడం కంటే పిల్లలు తమంతటతాముగా అభ్యసన ప్రక్రియలో పాల్గొని జ్ఞానాన్ని నిర్మించుకునేలా ప్రణాళికను రూపొందించి అమలుచేయడం గుణాత్మక విద్యాసాధనకు దోహదం చేస్తుంది. గుణాత్మక విద్యా సాధనకు పిల్లలు విద్యా సంవత్సరం పూర్తయ్యేనాటికి ఆ సబ్జెక్టులో సాధించాల్సిన సామర్థ్యాలను అభ్యసన ఫలితాలుగా నిర్వచించుకోవడం జరిగింది. విద్యాహక్కు చట్టం సూచించినట్లుగా తరగతి వారీగా సబ్జెక్ట్ వారీగా అభ్యసన ఫలితాలను రూపొందించుకోవడం జరిగింది. జాతీయ విద్యాప్రణాళిక చట్రం ప్రకారం విద్యార్థులు బట్టీ విధానానికి స్వస్తి పలికి, పాఠ్య పుస్తక పరిధిని దాటి అభ్యసనం జరిగి నిజజీవితంలో అభ్యసనాంశాలు వినియోగించుకునేలా బోధనాభ్యసన ప్రక్రియలు ఉండాలి. ఆ ప్రక్రియలు అభ్యసన ఫలితాలను సాధించేలా ఉండాలి.

అభ్యసన ఫలితాలకు సంబంధించి బ్రోచర్స్ రూపొందించి తల్లిదండ్రులకు అందజేయడం జరిగింది. పాఠశాలలకు పోస్టర్స్ ముద్రించి ఇవ్వడం జరిగింది. తరగతి గదులలో వీటిని ప్రదర్శించారు. వీటి ద్వారా భాగస్వాములందరికీ అభ్యసన ఫలితాలగూర్చి తెలియజేసే ప్రయత్నం జరిగింది. వీటిని ఎవరెవరికి ఎందుకు అందజేశారో తెలుసుకుందాం.

### అభ్యసన ఫలితాలు - ఎవరి కోసం - ఎందుకు?

మన రాష్ట్రంలో అభ్యసన ఫలితాలుగల పోస్టర్స్ రూపొందించి తరగతి వారిగా ప్రదర్శించడం జరిగింది. విద్యావ్యవస్థలోని భాగస్వాములందరూ పిల్లలు సాధించాల్సిన అభ్యసన ఫలితాలను గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా విధాన నిర్ణేతల (Policy Makers)కు పిల్లల అభివృద్ధిని జాతీయ స్థాయి సామర్థ్యాలతో పోల్చడానికి ఉపయోగపడతాయి.

1) విద్యావ్యవస్థ యొక్క తుది ఫలితం కంటే వ్యవస్థ యొక్క ఔన్నత్యాన్ని తెలుసుకోవడానికి ఉపయోగపడతాయి.
2) ఉపాధ్యాయ విద్యకు వివిధ అభ్యసన ఫలితాల సాధనకు ఉపయోగపడే బోధనాభ్యసన వ్యూహాలపై శిక్షణ ఇవ్వడానికి దోహదపడతాయి.
3) అభ్యసన ఫలితాల సాధనకు కావలసిన బోధనాభ్యసన సామాగ్రిని అభివృద్ధి పరచడానికి ఉపయోగపడతాయి.
4) ఉపాధ్యాయులకు :
    - విద్యార్థుల యొక్క వ్యక్తిగత అభివృద్ధి అభ్యసన ఫలితాల ఆధారంగా సమీక్షించుటకు.
    - తరగతి బోధనలో విద్యార్థులకు సరైన బోధనావ్యూహాలను రూపొందించడానికి.
    - పిల్లల్లోగల అభ్యసన లోపాలను సరిదిద్దడానికి, అవసరమైన సవరణాత్మక బోధనలు చేయడానికి.
5) తల్లిదండ్రులకు :
    - పిల్లల అభ్యసనానికి ఉపాధ్యాయులను, పాఠశాలలను బాధ్యులుగా చూడడం.
    - పిల్లలకు అవసరమైన సహాయసహకారాలను ఇంటి వద్ద అందించడానికి.
6) పిల్లలకు :
    - తాము చదువుతున్న తరగతి పూర్తయ్యేనాటికి వారు ఏమి నేర్చుకోవాలో తెలుసుకోవడానికి.
    - స్వీయ అభ్యసనానికి వ్యూహాలను రూపొందించుకోవడానికి.

SCERT TELANGANA

# విజ్ఞానశాస్త్రంలో అభ్యసన ఫలితాలు -ప్రాథమికోన్నత స్థాయి

విజ్ఞానశాస్త్రం గతిశీలమైనది, ప్రతినిత్యం కొత్త కొత్త అనుభవాలతో, కొత్త కొత్త ఆవిష్కరణలతో వివిధ రంగాలలో విస్తరించబడేదే విజ్ఞానశాస్త్రం. మానవులకుండే శక్తులకు అనుగుణంగా సహజ పరిశీలన ద్వారా ప్రపంచాన్ని అర్థం చేసుకొని సంభావిత భావనలను రూపొందించుచున్నారు. తద్వారా సిద్ధాంతాలు, నియమాలు, సూత్రాలను రాబడుతున్నారు. సహజ అభివృద్ధిలో విజ్ఞానశాస్త్రం అత్యంత కీలకపాత్ర పోషిస్తున్నది. ప్రజల్లోని పేదరికం, నిరక్షరాస్యత, మూఢనమ్మకాల నిర్మూలనలో విజ్ఞానశాస్త్రం చాలా కీలకమైనది. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రపంచంలో ప్రతి ఒక్కరు వివిధ రకాల నైపుణ్యాలు పొందాల్సిన అవసరం ఉంది. సృజనాత్మక ఆలోచనా విధానం పెంపొందించుకోవాల్సిన అవసరం ఉంది. ఇందుకనుగుణంగా విజ్ఞానశాస్త్ర ఫలాలు అందరికీ చేరేలా విజ్ఞానశాస్త్ర విద్యలో మార్పుచేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. విద్యార్థుల్లో సత్యనిష్టత, విలువలతో కూడిన జీవితం, మంచి నడవడిక నేర్పగల్గేదే విజ్ఞానశాస్త్రం.

ఒక స్థిరమైన విజ్ఞానం పొందేందుకు జ్ఞానాభివృద్ధిలో భాగంగా విజ్ఞానశాస్త్రాన్ని ఒక కీలకమైన విషయంగా (Core Subject) గణితంతోపాటు ప్రాథమికోన్నత స్థాయిలో ప్రవేశపెట్టడం జరిగింది. పిల్లలు ప్రాథమిక స్థాయిలో పరిసరాల విజ్ఞానంలో నేర్చుకున్న అంశాల నుండి ప్రాథమికోన్నత దశలో విజ్ఞానశాస్త్రంలోని ప్రత్యేక అంశాలను చేర్చడం జరిగింది. పిల్లలకు బాగా తెలిసిన అనుభవ పూర్వకమైన అంశాల నుండి విజ్ఞానశాస్త్రంలోని ప్రత్యేక అంశాలు నేర్పాల్సి ఉంటుంది. పిల్లలు ప్రత్యక్ష అనుభవాల ద్వారా, చేతి నైపుణ్యం ద్వారా, వివిధ సాంకేతిక పరికరాల రూపకల్పన, నమూనాలు తయారుచేయడం మొదలగు కృత్యాలు చేయడం ద్వారా నేర్చుకొనేలా చేయాలి. తన పరిసరాల గురించి, ఆరోగ్యం గురించి, ప్రత్యుత్పత్తి వ్యవస్థ గురించి, లైంగిక ఆరోగ్యం గురించి కూడా తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. ఈ భావనలన్నింటిని తెలుసుకోవడానికి తరగతి గదుల్లో వివిధ కృత్యాలు, సర్వేలు, ప్రయోగాలు, ప్రాజెక్టులు, ప్రదర్శనలు వంటివి నిర్వహించాల్సి ఉంటుంది. సామూహిక కృత్యాలు, పనులు, సమవయస్కులతో మరియు ఉపాధ్యాయులతో చర్చలు నిర్వహింపజేయడం, సర్వేలు నిర్వహించడం ద్వారా సమాచారాన్ని దత్తాంశ రూపంలో ఉంచడం, దానిని విశ్లేషణ చేయగల్గడం, వినియోగించుకోవడం వంటి కార్యక్రమాలు చేయాల్సి ఉంటుంది. పాఠశాల, పాఠశాల పరిసరాలు, ఇంటి పరిసరాలు కూడా బోధనాభ్యసన ప్రక్రియల్లో, పాఠ్య ప్రణాళికల్లో ఒక భాగం కావాలి.

### విద్యా ప్రణాళికలో ఆశించే అంశాలు :

ప్రాథమికోన్నత స్థాయిలో విజ్ఞానశాస్త్ర పాఠ్యప్రణాళిక పిల్లల్లో ఈ కింది నైపుణ్యాలు, దృక్పథాలను పెంపొందించేవిగా ఉండాలి.

- శాస్త్రీయ దృక్పథం, శాస్త్రీయ ఆలోచనలు.
- శాస్త్ర విజ్ఞాన స్వభావాన్ని అర్థం చేసుకోవడం (ఉదా : పరీక్షింపదగిన, సమీకృతంగా ఉండడం, మిత వినియోగం, నైతికత, అభివృద్ధిశీలత, సృజనాత్మకత మొదలగునవి).



SCERT TELANGANA

- పరిశీలనలు, ప్రశ్నించే తత్వం, వివిధ రకాలైన అభ్యసన వనరులకై అన్వేషించడం, అన్వేషణలకై ప్రణాళికలు చేయడం, పరికల్పనలు చేయడం, పరీక్షించడం, దత్తాంశాన్ని సేకరించడం, విశ్లేషించడం మరియు దత్తాంశాన్ని పొందుపరచడానికి వివిధ సాధనాలను ఉపయోగించడం, వివిధ ఆధారాలతో వివరణలతో బలపరచడం, ప్రత్యామ్నాయ వివరణలను మదింపుచేసినందుకుగాను విమర్శనాత్మకంగా ఆలోచించడం, తన సొంత ఆలోచనలపట్ల ప్రతిస్పందించడం అనే విజ్ఞానశాస్త్ర ప్రక్రియా నైపుణ్యాలు అభివృద్ధిచెందాలి.
- విజ్ఞానశాస్త్ర పరిణామంలోని చారిత్రక అంశాలను ప్రశంసించడం.
- పర్యావరణ సమస్యల పట్ల ప్రతిస్పందించే గుణాన్ని కలిగి ఉండడం.
- వ్యక్తులపట్ల గౌరవం, హక్కుల పరిరక్షణ, లింగ సమానత్వం, ఋజువర్తన, నిజాయితీ, సహకారం, జీవితంపట్ల బద్ధులై ఉండగలగడం వంటి విలువలు కలిగి ఉండడం.

పాఠ్యప్రణాళిక దిగువ సూచించిన ఇతివృత్తాలతో కూడి విభిన్నమైన అంశాలతో సంబంధాన్ని కలిగే స్వభావాన్ని కలిగి ఉంటుంది.

### పాఠ్య ప్రణాళిక క్రింది అంశాల ఆధారంగా పొందుపరచబడింది

- ఆహారం
- పదార్థాలు
- సజీవ ప్రపంచం
- కదిలే వస్తువులు, ప్రజలు మరియు ఆలోచనలు
- వస్తువులు ఎలా పనిచేస్తాయి?
- సహజ దృగ్విషయాలు
- సహజ వనరులు

SCERT TELANGANA

# 6వ తరగతి – విజ్ఞాన శాస్త్రము

**అభ్యసన ఫలితాలు :**

- వివిధ పరిశీలనాంశాలైన ఆకారం, వాసన, స్పర్శ, చేసేపనులు మొదలగు వాటి ఆధారంగా మొక్కలు, దారాలు, పూలు వంటి వాటిని గుర్తిస్తారు.
- వివిధ వస్తువుల ధర్మాలు, నిర్మాణం, విధుల ఆధారంగా వస్తువులను, జీవుల మధ్య తేడాలను గుర్తిస్తారు. ఉదా॥ దారాలు–పోగులు, పీచు వేరు వ్యవస్థ – తల్లివేరు వ్యవస్థ, విద్యుత్ వాహకాలు – విద్యుత్ బంధకాలు మొదలగునవి.
- వస్తువులను, జీవులను వాటి పరిశీలనాంశాల, ధర్మాల ఆధారంగా వర్గీకరింపగల్గుతారు. ఉదా : నీటిలో కరిగేవి – కరగని పదార్థాలు, పారదర్శక – అపారదర్శక – పాక్షిక పారదర్శక పదార్థాలు, ద్విగతచర్యలు – అద్విగతచర్యలు, మొక్కలలో గుల్మాలు – పొదలు – వృక్షాలు – తీగలు – పాకేవి, ఆవరణ వ్యవస్థలో సజీవ నిర్జీవ అంశాలు, చలనాలలో ఋజుచలనం–వృత్తాకారచలనం–క్రమానుగత చలనం.
- సందేహాల నివృత్తికోసం సమాధానం రాబట్టడానికి చిన్న చిన్న ప్రయోగాలు, పరిశోధనలను చేయగల్గుతారు. ఉదా : జంతువులు తినే ఆహారంలో ఏయే పోషకాలున్నాయి? భౌతిక మార్పులన్నీ తాత్కాలికమైనవేనా? స్వేచ్ఛగా వేలాడదీసే అయస్కాంతం ఎప్పుడూ ఒకే దిశను సూచిస్తుందా?
- పోషకాహార లోపం, జంతువులలో మొక్కలలో అనుకూలనాలు, గాలి కాలుష్యం మొదలగు వాటికి కారణాలను గుర్తిస్తారు. మొక్కల నుండి పీచు, దారాలను తయారుచేయడం, మొక్కలలో జంతువులలో చలనాలు, నీడలు ఏర్పడే విధానం, సమతల దర్పణంపై ఏర్పడే కాంతి పరావర్తనం, గాలి సంఘటనంలో తేడాలు, వర్మీకంపోస్టు తయారుచేయడం వంటి దృగ్విషయాలను, పద్ధతులను వివరిస్తారు.
- భౌతిక పరిమాణాలను కొలవగల్గుతారు. వాటిని యస్.ఐ. పద్ధతిలో వ్యక్తం చేయగల్గుతారు. ఉదా : పొడవులు, ఘనపరిమాణాలు కొలవడం.
- వివిధ జీవులకు చెందిన బొమ్మలు గీసి భాగాలు గుర్తించగలుగుతారు, వివిధ ప్రక్రియలకు ఫ్లోచార్ట్‌లను గీయగల్గుతారు. వివరించగలుగుతారు. ఉదా : పుష్పం భాగాలు, కీళ్ళు రకాలు, వడపోత విధానం, జలచక్రం మొదలైనవి.
- తన పరిసరాలలో లభించే వివిధ పదార్థాలతో నమూనాలు తయారుచేయగల్గుతారు. తయారుచేసే విధానాన్ని వివరించగల్గుతారు. ఉదా : పిన్‌హోల్ కెమెరా, పెరిస్కోప్, టార్చ్‌లైట్.
- నేర్చుకున్న భావనలను నిజజీవితంలో వినియోగిస్తారు. ఉదా : సంతులిత ఆహారాన్ని ఎంపిక చేసుకుంటారు. వస్తువులను వేరుచేయగల్గుతారు. కాలాన్ని బట్టి దుస్తులు ధరిస్తారు. దిక్కులు తెలుసుకోవడం కోసం దిక్సూచిని ఉపయోగిస్తారు. వరదలు, కరువు సందర్భాలలో తగిన సూచనలు పాటిస్తారు.
- పర్యావరణ పరిరక్షణకు చర్యలు తీసుకుంటారు. ఉదా : ఆహారం, విద్యుత్, నీటివృధాను అరికట్టగల్గుతారు. వ్యర్థాల ఉత్పత్తిని తగ్గించగల్గుతారు. వర్షపునీటి నిల్వవిధానాలను పాటిస్తారు. మొక్కల సంరక్షణ చర్యలు చేపడతారు.
- అందుబాటులోని వనరుల వినియోగానికి సృజనాత్మకంగా ప్రణాళికలు చేస్తారు. తగిన ప్రణాళిక ఆధారంగా వనరులను విచక్షణతో ఉపయోగించుకుంటారు.
- నిజాయితీ, సహకారం, నిర్భీతి, విషయనిష్టత, రాగద్వేషాలకు అతీతంగా ఉండటం వంటి విలువలు ప్రదర్శిస్తారు.



SCERT TELANGANA

# 7వ తరగతి - విజ్ఞాన శాస్త్రము

**అభ్యసన ఫలితాలు :**

- ఆకారం, స్పర్శానుభూతి, నిర్వహించే విధులు మొదలైన పరిశీలించతగ్గ లక్షణాలను బట్టి జంతు దారాలు, వివిధ రకాల దంతాలు, దర్పణాలు, కటకాలు వంటి వాటిని, వివిధ రకాల జంతువులను గుర్తిస్తారు.
- ధర్మాలు, నిర్మాణము, నిర్వహించే విధులను బట్టి వివిధ జీవులలో జీర్ణక్రియా విధానం, ఏకలింగ - ద్విలింగ పుష్పాలు, ఉష్ణవాహకాలు - ఉష్ణబంధకాలు, ఆమ్లం - క్షారం - తటస్థపదార్థాలు, దర్పణాలు - కటకాలు అవి ఏర్పరిచే ప్రతిబింబాల మధ్య, వివిధ జీవుల మధ్య మరియు వివిధ వస్తువుల మధ్య తేడాలను గుర్తిస్తారు.
- పదార్థాలు, జీవులను వాటి ధర్మాలను, లక్షణాలను బట్టి వర్గీకరిస్తారు. ఉదా : వృక్షదారాలు - జంతుదారాలు, భౌతిక - రసాయనిక మార్పులు.
- కొన్ని సందేహాలకు సమాధానాలు కనుగొనేందుకు చిన్న చిన్న ప్రయోగాలు, పరిశీలనలు నిర్వహిస్తారు. ఉదా :రంగు పుష్పాల నుంచి తీసిన పదార్థాన్ని ఆమ్ల లేదా క్షార సూచికగా వాడుకోవచ్చా? ఆకు పచ్చగా లేని ఆకులు కూడా కిరణజన్య సంయోగక్రియ జరుపుతాయా? తెల్లని కాంతి చాలా రంగుల మిశ్రమమా?
- ప్రక్రియలకు, ద్విగ్విషయాలకు మధ్యగల సంబంధానికి కారణాలు గుర్తిస్తారు. ఉదా : గాలి పీడనంతో గాలివేగం, మట్టిలోని రకాలు వాటిలో పెరిగే పంటలు, మానవ కార్యకలాపాల వల్ల భూగర్భజలం తగ్గిపోవడం మొదలైనవి.
- వివిధ ప్రక్రియలకు, దృగ్విషయాలకు మధ్యగల సంబంధానికి గల కారణాలు వివరిస్తారు. ఉదా : జంతు దారాలను తయారుచేసే ప్రక్రియ. ఉష్ణం బదిలీ పద్ధతులు, మానవులు, మొక్కలలో అవయవ వ్యవస్థలు, వేడిచేయడం మరియు ప్రవాహ విద్యుత్ యొక్క అయస్కాంత ప్రభావాలు మొదలైనవి.
- రసాయన చర్యలకు పదసమీకరణాలను రాస్తారు. ఉదా : ఆమ్లక్షార చర్యలు, తుప్పుపట్టడం, కిరణజన్య సంయోగక్రియ, శ్వాసక్రియ మొదలైనవి.
- ఉష్ణోగ్రత, నాడీస్పందన రేటు, కదిలే వస్తువుల వేగం, సామాన్యలోలక డోలనావర్తన కాలము మొదలైన వాటిని కొలుస్తారు. లెక్కిస్తారు.
- బొమ్మలు గీసి భాగాలు గుర్తిస్తారు. ఫ్లోచార్ట్‌ను గీస్తారు. ఉదా : మానవులలో, మొక్కలలో వివిధ అవయవ వ్యవస్థలు, విద్యుత్‌వలయాలు, ప్రయోగపరికరాలను అమర్చడం, పట్టుపురుగు జీవితచక్రం మొదలైనవి.
- దూరం - కాలం వంటి గ్రాఫ్‌లను గీస్తారు. గ్రాఫ్‌ల గురించి వ్యాఖ్యానిస్తారు.
- పరిసరాలలో లభించే వనరులను, పదార్థాలను ఉపయోగించి నమూనాలు తయారుచేస్తారు. వాటిని తయారుచేసే విధానాన్ని వివరిస్తారు. ఉదా : స్టెతస్కోప్, ఎనిమోమీటర్, విద్యుత్ అయస్కాంతాలు, న్యూటన్ వర్ణచక్రం మొదలైనవి.
- విజ్ఞానశాస్త్ర ఆవిష్కరణల గాథలను చర్చిస్తారు, ప్రశంసిస్తారు.
- నేర్చుకున్న భావనలను నిజజీవితంలో అన్వయించుకుంటారు. ఉదా : వివిధ సందర్భాలలో వివిధ రకాల ఆమ్లాలను ఉపయోగించడం. మట్టిని పరీక్షించి సారవంతం చేసే వివిధ చర్యలు చేబట్టడం, తుప్పుని నివారించడానికి తీసుకోవలసిన చర్యలు, శాఖీయ ప్రత్యుత్పత్తి ద్వారా వ్యవసాయం, పరికరాలలో 2 లేదా అంతకన్నా ఎక్కువ విద్యుత్ ఘటాలను సరైన క్రమంలో కలపడం, విపత్తుకు ముందు తరువాత చర్యలు చేపట్టడం, తిరిగి వాడే నిమిత్తం కలుషిత జలాన్ని శుద్ధిచేసే పద్ధతులను సూచించడం మొదలైనవి.
- పరిసరాలను పరిరక్షించుకోవడానికి ప్రయత్నిస్తారు. ఉదా : బహిరంగ ప్రదేశాలలో పరిశుభ్రతకు మంచి పద్ధతులు పాటించడం, కాలుష్యకారకాల ఉత్పత్తిని కనిష్ట స్థాయికి తగ్గించడం. నేలక్షయాన్ని నివారించడానికి మొక్కలు నాటడం, సహజ వనరులను మితిమీరి వినియోగించడం వల్ల కలిగే ప్రభావాల గురించి ఇతరులను చైతన్యపరచడం మొదలైనవి.
- అందుబాటులోని వనరుల వినియోగానికి సృజనాత్మకమైన ప్రణాళికలు చేస్తారు.
- నిజాయితీ, సహకారం, భయం లేకపోవడం, విషయనిష్ఠత, రాగద్వేషాలకు అతీతంగా ఉండడం వంటి విలువలు ప్రదర్శిస్తారు.



SCERT TELANGANA

# 8వ తరగతి - విజ్ఞాన శాస్త్రము

**అభ్యసన ఫలితాలు :**

- ఆకారం, స్పర్శానుభూతి, నిర్వహించే విధులు మొదలైన పరిశీలించతగ్గ లక్షణాలను బట్టి వివిధ పదార్థాలు, జీవుల మధ్యగల తేడాలను గుర్తిస్తారు. ఉదా : విద్యుత్ వాహక ద్రావణాలు – విద్యుత్‌బంధక ద్రావణాలు, వృక్ష–జంతుకణాలు, శిశోత్పాదక జీవులు – అండోత్పాదక జీవులు.
- వస్తువులను, జంతువులను వాటి ధర్మాలు, నిర్మాణము, నిర్వహించే విధులను బట్టి వివిధ జీవులలో జీర్ణక్రియా విధానం, ఏకలింగ – ద్విలింగ పుష్పాలు, ఉష్ణవాహకాలు – ఉష్ణబంధకాలు, ఆమ్లం – క్షారం – తటస్థపదార్థాలు, దర్పణాలు – కటకాలు అవి ఏర్పరిచే ప్రతిబింబాల మధ్య, వివిధ జీవుల మధ్య తేడాలను గుర్తిస్తారు.
- పదార్థాలు, జీవులను వాటి ధర్మాలను, లక్షణాలను బట్టి వర్గీకరిస్తారు. ఉదా : లోహాలు – అలోహాలు, ఖరీఫ్ – రబీ పంటలు, ఉపకార – అపకార సూక్ష్మజీవులు, లైంగిక – అలైంగిక ప్రత్యుత్పత్తి, ఖగోళ వస్తువులు, అంతరించిపోయే – అంతరించిపోని సహజ వనరులు మొదలైనవి.
- కొన్ని సందేహాలకు సమాధానాలు కనుగొనేందుకు చిన్న చిన్న ప్రయోగాలు, పరిశీలనలు నిర్వహిస్తారు. ఉదా : దహనానికి అవసరమైన పరిస్థితులు ఏవి? ఊరగాయలు, మరబ్బ తయారుచేయడంలో ఉప్పు, చక్కెర ఎందుకు కలుపుతారు? ఒకే లోతు వద్ద అన్ని ద్రవాలు సమాన పీడనాన్ని కలుగజేస్తాయా?
- ప్రక్రియలకు, దృగ్విషయాలకు మధ్యగల సంబంధానికి కారణాలు గుర్తిస్తారు. ఉదా : మానవులలో, జంతువులలో ప్రత్యుత్పత్తి, శబ్దం జనించడం, ప్రసరించడం, ప్రవాహ విద్యుత్ యొక్క రసాయన ఫలితాలు, బహుళ ప్రతిబింబాలు ఏర్పడడం, జ్వాల నిర్మాణం మొదలైనవి.
- రసాయన చర్యలకు పదసమీకరణాలను రాస్తారు. ఉదా : గాలి, నీరు, ఆమ్లాలు మొదలైనవాటితో లోహాలు మరియు అలోహాల చర్యలు మొదలైనవి.
- పతనకోణం, పరావర్తనకోణం మొదలైన వాటిని కొలుస్తారు.
- సూక్ష్మజీవులు, ఉల్లిపొర, బుగ్గకణం మొదలైనవాటి స్లైడులు తయారుచేస్తారు. వాటి సూక్ష్మ లక్షణాలను వర్ణిస్తారు.
- బొమ్మలు గీసి భాగాలు గుర్తిస్తారు. ఫ్లోచార్ట్‌ను గీస్తారు. వివరించగలుగుతారు. ఉదా : కణ నిర్మాణం, కంటి నిర్మాణం, మానవ ప్రత్యుత్పత్తి అవయవాలు.

SCERT TELANGANA

**6, 7, 8, తరగతులకు సంబంధించి సూచిత / నమూనా బోధనాభ్యసన ప్రక్రియలు :**

అభ్యాసకులు జంటగా / జట్టుగా / వ్యక్తిగతంగా నేర్చుకోవడానికి అవకాశం కల్పిస్తూ కింది అంశాల ద్వారా నేర్చుకోవడానికి ప్రోత్సహించాలి.

- జ్ఞానేంద్రియాలను ఉపయోగించి (చూడడం, స్పర్శించడం, రుచిచూడడం, వాసన చూడడం, వినడం మొదలైనవి) పరిసరాలలో అన్వేషించడం, సహజ ప్రక్రియలు, దృగ్విషయాలు గురించి తెలుసుకోవడం.
- ప్రశ్నలు వేయడం, ప్రతిస్పందించడం ద్వారా సమాధానాలు రాబట్టుకోవడం, చర్చించడం, డిజైనింగ్ చేయడం, కృత్యాలు సరైన పద్ధతిలో నిర్వహించడం, నాటకీకరణ, చర్చలు, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని (ICT) ఉపయోగించుకోవడం.
- కృత్యాల నిర్వహణ సమయంలో, ప్రయోగాలు చేసేటప్పుడు, సర్వేలు నిర్వహించేటప్పుడు, క్షేత్ర పర్యటనలు చేసేటప్పుడు తన పరిశీలనలను నమోదు చేయగల్గడం.
- నమోదు చేసిన దత్తాంశాన్ని, విశ్లేషించడం, ఫలితాలను రాబట్టడం, నిర్ధారణలు చేయగల్గడం, సాధారణీకరణ చేయగల్గడం, కనుగొన్న విషయాలను సమవయస్కులతోను, పెద్దలతోను పంచుకోవడం.
- తమ సృజనాత్మకతను, వినూత్నమైన ఆలోచనలను, కొత్త డిజైన్‌లు / నమూనాలు, అభివృద్ధిపరచబడిన వాటిని ప్రదర్శించడం.
- సహకారం, కలసి పనిజేయడం, నిజాయితీని ప్రదర్శించడం, వనరులను విచక్షణగా వినియోగించుకోవడం వంటి విలువలను అంతర్గతీకరించుకుంటారు. పొందుతారు. ప్రశంసిస్తారు.

SCERT TELANGANA

# ఆశించిన అభ్యసన ఫలితాలు

## 6వ తరగతి

**విద్యార్థులు ఇవన్నీ నేర్చుకుంటారు....**

- బాహ్యస్వరూపం, విధులు, సువాసన మొదలైన పరిశీలనాంశాల ఆధారంగా మొక్కలు, నారలు, పుష్పాలు మొదలైన పదార్థాలను, జీవులను గుర్తిస్తారు.
- పదార్థాలు మరియు జీవుల ధర్మాలు, నిర్మాణం, విధుల ఆధారంగా అంశాల మధ్య భేదాలను తెలియచేస్తారు. ఉదాహరణకు తల్లి వేరువ్యవస్థ మరియు పీచు వేరు వ్యవస్థ, విద్యుత్ వాహకాలు మరియు నిరోధకాలు మొదలైనవి.
- జీవులు మరియు పదార్థాలను, పద్ధతులను పరిశీలించి వాటి ధర్మాల ఆధారంగా అంశాలను వర్గీకరిస్తారు. ఉదాహరణకు కరిగే పదార్థాలు, కరగని పదార్థాలు, పారదర్శక, అపారదర్శక కాంతి నిరోధక పదార్థాలు, ఆవాసంలో సజీవ, నిర్జీవ అంశాలు.
- ప్రశ్నలకు సమాధానాలు తెలుసుకొనుటకు చిన్న చిన్న సాధారణ అన్వేషణలను నిర్వహిస్తారు. ఉదాహరణకు పశుగ్రాసంలో ఉండే పోషకాలేవి? స్వేచ్ఛాయుతంగా వ్రేలాడదీయబడిన అయస్కాంతం దిశానిర్దేశం చేస్తుందా?
- వివిధ కారణాలతో పద్ధతులు మరియు దృగ్విషయాల మధ్య సంబంధాన్ని ఏర్పర్చగలరు. ఉదాహరణకు ఆవాసాలకు అనుగుణంగా మొక్కలు, జంతువుల అనుకూలనాలు.
- పద్ధతులు మరియు దృగ్విషయాలను వివరిస్తారు. ఉదాహరణకు మొక్కల నుండి నారలు తీసే పద్ధతి, మొక్కలు మరియు జంతువులలో చలనాలు, నీడలు ఏర్పడటం, సమతల దర్పణం నుండి కాంతి పరావర్తనం మొదలైనవి.
- భౌతిక రాశులను మాపనం చేసి ఎస్.ఐ. పద్ధతిలో వ్యక్తపర్చటం ఉదా: పొడవు, ద్రవ్యరాశి, ఉష్ణోగ్రత మొదలైనవి.
- బొమ్మలను గీచి భాగాలను గుర్తిస్తారు. జీవులు మరియు పదార్థాలను ఫ్లోచార్ట్ రూపంలో గీస్తారు.

  ఉదాహరణకు కీళ్ళు, వడపోత, జలచక్రం మొదలైనవి.
- పరిసరాలలో దొరికే పదార్థాలతో నమూనాలను తయారుచేసి వాటి పనిచేయు విధానంను వివరిస్తారు.

  ఉదాహరణకు పిన్‌హోల్ కెమేరా, పెరిస్కోప్, విద్యుత్ టార్చ్‌లైట్ మొదలైనవి.
- అభ్యసించిన వైజ్ఞానిక భావనలను నిత్యజీవితంలో అన్వయించుకుంటారు. ఉదా: సమతుల్య ఆహారానికి ఆహార పదార్థాలను ఎంపిక చేస్తారు. ఋతువులకు తగినట్లు ధరించే దుస్తులను ఎంపిక చేయటం. దిక్సూచి ఉపయోగించి దిక్కులను తెలుసుకోవటం. భారీవర్షాలు, కరువు పరిస్థితులను ఎదుర్కొనుటకు తగిన సూచనలు సలహాలు ఇవ్వటం, పాటించటం.
- పరిసరాలను పరిరక్షించుటకు తగిన కృషిచేస్తారు. ఉదాహరణకు నీరు, విద్యుచ్ఛక్తి మరియు ఆహార పదార్థాల వృధాను అరికట్టడం, వ్యర్థాల ఉత్పత్తిని తగ్గించటం. వర్షపు నీటి యాజమాన్య పద్ధతులపై అవగాహన పెంచటం.
- నిజాయితి, సహకారం, నిర్భయత్వం, హేతుబద్ధమైన విలువలను ప్రదర్శిస్తారు.

SCERT TELANGANA

# ఆశించిన అభ్యసన ఫలితాలు

## 7వ తరగతి

**విద్యార్థులు ఇవన్నీ నేర్చుకుంటారు....**

- జంతువుల దారాలు (నారలు), దంతాల రకాలు, దర్పణములు, కటకములను బాహ్యస్వరూపము, విధులు మొదలైన పరిశీలనాంశాల ఆధారంగా పదార్థాలు, జీవులను గుర్తిస్తారు.
- వివిధ జీవులలో జీర్ణక్రియ, ఏకలింగ - ద్విలింగ పుష్పాలు, ఉష్ణ వాహకములు - ఉష్ణబంధకములు, ఆమ్లాలు, క్షారాలు, తటస్థ పదార్థాలు, దర్పణములు మరియు కటకాల ద్వారా ఏర్పడే ప్రతిబింబాలు మొదలైన వాటిని, వాటి ధర్మాలు, నిర్మాణం మరియు విధుల ఆధారంగా పదార్థాలు - జీవులకు మధ్య తేడాలు తెల్పగలరు.
- వృక్ష మరియు జంతునారలు, భౌతిక రసాయన మార్పులు మొదలైన వాటిని వాటి ధర్మాలు - లక్షణాల ఆధారంగా పదార్థాలు - జీవులుగా వర్గీకరిస్తారు.
- తమ సందేహాలకు / ప్రశ్నలకు సమాధానాలు తెలుసుకోవడానికి సరళమైన అన్వేషణలు కొనసాగిస్తారు. ఉదాహరణకు రంగు పుష్పాల నుండి తీసిన రసాన్ని ఆమ్లాల - క్షారాల సూచికలుగా ఉపయోగించవచ్చా? ఆకుపచ్చగా లేని పత్రాలు కూడా కిరణజన్య సంయోగ క్రియ నిర్వహిస్తాయా? తెల్లని కాంతిలో అనేకమైన వర్ణాలున్నాయా? మొదలైనవి.
- వివిధ కారణాలతో పద్ధతులు మరియు దృగ్విషయాల మధ్య సంబంధాన్ని ఏర్పరచగలరు. ఉదాహరణకు గాలి వేగము - గాలి పీడనము, వివిధ రకాల నేలలో పెంచే పంటలు. మానవ చర్యలవల్ల భూగర్భ జలమట్టం తగ్గిపోవటం మొ॥నవి.
- పద్ధతులు మరియు దృగ్విషయాలను వివరిస్తారు. ఉదాహరణకు జంతువుల నుండి దారాలు తీసే పద్ధతి, ఉష్ణవాహన సంవాహకవిధానాలు, మొక్కలు మరియు మానవులలో అవయవాలు, అవయవ వ్యవస్థలు మొ॥నవి.
- రసాయన సమీకరణాలను పదాలు / వాక్యాల రూపంలో రాయగలరు. ఉదాహరణకు ఆమ్ల, క్షార చర్యలు, క్షయమగు చర్యలు, కిరణజన్యసంయోగక్రియ, శ్వాసక్రియ మొ॥వి.
- రాశులను కొలవగలరు. లెక్కించగలరు. ఉదా : ఉష్ణోగ్రత, నాడీ స్పందన, కదిలే వస్తువుల వేగం, సరళలోలకం యొక్క కాలవ్యవధులు మొ॥వి.
- ఫ్లోచార్ట్‌లు, భాగాలు గుర్తించబడిన బొమ్మలు గీయగలరు. ఉదా : మొక్కలు మరియు మానవులలో అవయవాలు, అవయవ వ్యవస్థలు, విద్యుత్ వలయాలు, ప్రయోగ విధానాలు, పట్టు పురుగు జీవిత చక్రం మొ॥నవి.
- గ్రాఫ్‌లు గీయగలరు. గ్రాఫ్‌లను వ్యాఖ్యానించగలరు. ఉదాహరణకు దూరం, కాలం మొ॥నవి.
- పరిసరాలలో దొరికే పదార్థాలతో నమూనాలను తయారుచేసి, వాటి పని విధానమును వివరిస్తారు.

  ఉదాహరణకు స్టెతస్కోప్, ఎనిమోమీటర్, మొ॥వి.

SCERT TELANGANA

- వైజ్ఞానిక శాస్త్ర పరిశోధనలను చర్చిస్తారు. అభినందిస్తారు.
- అభ్యసించిన వైజ్ఞానిక భావనలను నిత్యజీవితంలో అన్వయించుకుంటారు. ఉదా : ఎసిడిటిని తగ్గించుకోవడం, మృత్తిక పరీక్ష - పరిరక్షణ, మృత్తిక సంరక్షణ, శాఖీయోత్పత్తి ద్వారా పెంచడం, 2-3 ఘటములను సరియైన పద్ధతిలో పరికరములో అమర్చడం ప్రకృతి విపత్తుల సమయంలో మరియు తర్వాత తగిన చర్యలు చేపట్టడం, మురుగు నీరు శుద్ధిచేసి, తిరిగి వాడుట కొరకు సరియైన పద్ధతులు సూచించగలరు.
- పరిసరాలను పరిరక్షించుటకు తగిన కృషి చేస్తారు. ఉదాహరణకు బహిరంగ ప్రదేశాలలో శుభ్రత - పరిశుభ్రత పాటించటం. కాలుష్య కారకాలను నియంత్రించటం, మృత్తికా క్రమక్షయంను నివారించుటకు మొక్కలు నాటడం. సహజ వనరులను అధిక మొత్తంలో వాడకం ద్వారా కలిగే పరిణామాల పట్ల అవగాహన కల్పించటం మొ॥వి.
- సహజ వనరుల వినియోగం విషయలో తగిన సృజనాత్మకతను, ప్రణాళికను ప్రదర్శిస్తారు.
- నిజాయితి, సహకారం, నిర్భయత్వం, హేతుబద్ధమైన విలువలను ప్రదర్శిస్తారు.

SCERT TELANGANA

# ఆశించిన అభ్యసన ఫలితాలు

## జీవశాస్త్రం - 8వ తరగతి

**విద్యార్థులు ఇవన్నీ నేర్చుకుంటారు....**

- పరిశీలించదగ్గ లక్షణాలైన ఆకారం, నిర్వహించే విధులు మొ॥నవి బట్టి పదార్థాలు, జీవుల మధ్యగల తేడాలను గుర్తిస్తారు. ఉదా॥ వృక్షకణాలు - జంతుకణాలు, అండోత్పాదక - శిశోత్పాదక జీవులు, ఏక లింగ - ద్విలింగ పుష్పాలు.
- ధర్మాలు, నిర్మాణం, నిర్వహించే విధులను బట్టి వస్తువులను, జీవులను వర్గీకరిస్తారు. ఉదా॥ ఖరీఫ్ - రబీ పంటలు, ఉపయుక్త - హానికర సూక్ష్మజీవులు, అలైంగిక - లైంగిక ప్రత్యుత్పత్తి, తరిగిపోయే - తరిగిపోని సహజవనరులు.
- సందేహాలకు సమాధానాలు కనుగొనేందుకు చిన్న చిన్న కృత్యాలు, ప్రయోగాలు నిర్వహిస్తారు. ఉదా॥ ఊరగాయలు, మురబ్బా, జామ్‌లు తయారుచేయటానికి ఎక్కువ ఉప్పు / చక్కెరను ఎందుకు కలుపుతారో తెలుసుకుంటారు.
- ప్రక్రియలకు దృగ్విషయాలకు మధ్యగల సంబంధానికి కారణాలు గుర్తిస్తారు. ఉదా॥ గాలిలోని కాలుష్యకారి వల్ల పొగమంచు ఏర్పడుట, ఆమ్ల వర్షాలవల్ల చారిత్రాత్మక కట్టడాలు నశించి కృషించడం.
- ప్రక్రియలను దృగ్విషయాలను వివరించగలరు. ఉదా॥ మానవులలో, జంతువులలో ప్రత్యుత్పత్తి, ఉల్లిపొర, బుగ్గకణాలు, సూక్ష్మజీవుల స్లైడ్‌లను తయారుచేస్తారు.
- బొమ్మలు గీసి భాగాలను గుర్తిస్తారు. ఫ్లో-చార్టులను గీస్తారు. ఉదా॥ కణ నిర్మాణం, మానవుల ప్రత్యుత్పత్తి అవయవాలు.
- నేర్చుకున్న భావనలను నిజజీవితంలో అన్వయించుకుంటారు. ఉదా॥ కుళ్ళిపోయే - కుళ్ళిపోని వ్యర్థాలు, కౌమారదశకు సంబంధించిన అపోహలు.
- శాస్త్ర విజ్ఞాన ఆవిష్కరణల గాథలను చర్చించి ప్రశంసిస్తారు. ఉదా॥ పెన్సిలిన్ ఆవిష్కరణ.
- పరిసరాల పరిరక్షణకు ప్రయత్నిస్తారు. ఉదా॥ ఎరువుల, క్రిమిసంహారకాల వినియోగాన్ని నియంత్రించడం. పర్యావరణ సమస్యలను ఎదుర్కొనేందుకు పరిష్కార మార్గాలను సూచిస్తారు.

SCERT TELANGANA

# ఆశించిన అభ్యసన ఫలితాలు

## భౌతిక రసాయన శాస్త్రం - 8వ తరగతి

**విద్యార్థులు ఇవన్నీ నేర్చుకుంటారు....**

- పదార్థాలకు సంబంధించిన బేధాలను చెప్పగలరు. ఉదా॥ (i) సహజ, కృత్రిమ దారాలు, (ii) స్పర్శా, క్షేత్రబలాలు, (iii) విద్యుత్ వాహక ద్రవాలు - విద్యుత్ బంధక ద్రవాలు.
- పదార్థాలను ధర్మాలు, లక్షణాల ఆధారంగా వర్గీకరిస్తారు. ఉదా॥ (i) లోహాలు - అలోహాలు, (ii) ఖగోళ వస్తువులు, (iii) తరిగిపోయే - తరిగిపోని సహజ శక్తి వనరులు.
- సమస్యల నివృత్తికి పరికల్పనలు చేసి ప్రయోగాలు నిర్వహిస్తారు. ఉదా॥ (i) దహన చర్యలు జరుపుటకు కావలసిన పరిస్థితులు, (ii) ద్రవాలలో సమాన లోతులో ఒకే పీడనాన్ని కలిగి ఉంటాయా?
- ప్రక్రియలను, దృగ్విషయాలను సరైన కారణాలతో వివరిస్తారు. ఉదా॥ (i) గాలిలోని కాలుష్య కారకాలవల్ల ఏర్పడే ఫలితాల గురించి, (ii) ఆమ్ల వర్షాల వల్ల చారిత్రక కట్టడాల క్షయం పొందడం.
- ప్రక్రియలను, దృగ్విషయాలను వివరిస్తారు. ఉదా॥ (i) ధ్వని, ఉత్పత్తి - ప్రసరణ, (ii) విద్యుత్ ప్రవాహం వల్ల రసాయన మార్పు, (iii) జ్వాల యొక్క ఆకారం.
- రసాయన చర్యలకు పద సమీకరణాలు రాస్తారు. ఉదా॥ (i) లోహాలు - అలోహాలు, (ii) గాలి, నీరు మరియు ఆమ్లాలతో చర్యలు.
- పతన కోణం, పరావర్తన కోణాలను కొలుస్తారు.
- బొమ్మలు గీసి భాగాలు గుర్తించుట - ఫ్లోచార్టు తయారుచేయుట. ఉదా॥ (i) కిరణ చిత్రాలు, (ii) ప్రయోగాల, పరికరాల అమరికలు.
- తన చుట్టూ గల పరిసరాలలో అందుబాటులో గల పదార్థాల నుండి నమూనాలను తయారుచేస్తారు.

  ఉదా॥ (i) జలతరంగిణి, (ii) సితార, (iii) విద్యుత్ దర్శిని, (iv) అగ్నిమాపక యంత్రము.
- శాస్త్రీయ భావనలను నిజజీవితంలో వినియోగిస్తారు. ఉదా॥ (i) నీటిని శుభ్రపరచుట, (ii) జీవ విచ్ఛిన్నం చెందేవి - జీవ విచ్ఛిన్నం చెందని వాటిని వేరుపరచి వర్గీకరిస్తారు, (iii) ఘర్షణలను పెంచుట - తగ్గించుట, (iv) కౌమార దశలో ఎదురయ్యే మూఢ నమ్మకాలను సవాలుచేస్తారు.
- శాస్త్రీయ ఆవిష్కరణలకు సంబంధించిన విషయాలను, కథలను చర్చించి అభినందిస్తారు.
- వాతావరణాన్ని పరిరక్షించుటకు కృషిచేయుట. ఉదా॥ (i) వనరులను చట్ట ప్రకారంగా వినియోగిస్తారు, (ii) ప్రకృతి వైపరీత్యాలు ఎదుర్కోవడానికి తగు సూచనలు చేస్తారు.
- అందుబాటులోగల వనరులను వినియోగించడంలో మెలకువతో సృజనాత్మకతను ప్రదర్శిస్తారు.
- సహకారం, నిజాయితీ, భయాందోళన లేకపోవడం, వనరులు కాపాడడం వంటి విలువలను కలిగి ఉంటారు.

SCERT TELANGANA

# II. ఎన్.ఎ.ఎస్. ఫలితాలు - విశ్లేషణ

**ఉపోద్ఘాతం :**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గత కొన్ని సంవత్సరాల నుండి సార్వత్రిక విద్యను సాధించటానికి అనేక కార్యక్రమాలు చేపట్టాయి. అందులో భాగంగా అందరికి విద్య అందుబాటులో ఉండే విధంగా పాఠశాలలను ఏర్పాటుచేయటం, నిర్బంధ విద్యాచట్టాన్ని అమలుపర్చటం వంటి అనేక అంశాలలో ప్రగతిని సాధించినప్పటికి ఇప్పటివరకు పిల్లల్లో గుణాత్మక విద్యను ఆశించినమేరకు సాధించలేకపోయాము. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు చేపట్టినప్పటికి ఇంకా పిల్లల్లో ఆశించిన అభ్యసనస్థాయిని సాధించవలసి ఉన్నది. దీనిని మెరుగుపర్చుటకు కేంద్ర ప్రభుత్వం విద్యార్థులలో విషయాల వారీగా, తరగతి వారీగా సాధించాల్సిన అభ్యసన ఫలితాలను నిర్దేశించింది. దీని ప్రకారం దేశంలోని వివిధ రాష్ట్రాలలోని విద్యార్థులలో ఎన్నిక చేసుకున్న తరగతులలో వివిధ సబ్జెక్టులలో అభ్యసన ఫలితాలు ఏమేరకు ఉన్నాయో నిర్ధారించుటకు NAS పరీక్షను నిర్వహించింది. వాటి ఫలితాలను క్రింది విధంగా విశ్లేషించుట జరిగింది.

జాతీయ సాధన సర్వే పరీక్ష (ఎన్.ఎ.ఎస్.)ను దేశ వ్యాప్తంగా నవంబర్ 13, 2017వ తేదీన ఎంపిక చేయబడిన ప్రభుత్వ మరియు ఎయిడెడ్ పాఠశాలల్లో నిర్వహించడం జరిగింది. ఈ పరీక్ష భాష, గణిత, సైన్సు, సాంఘీక శాస్త్రంలో నిర్వహించడం జరిగింది. 3, 5 తరగతులలో 45 ప్రశ్నలున్న ప్రశ్నాపత్రం, 8వ తరగతికి 60 ప్రశ్నలున్న ప్రశ్నాపత్రం ఉపయోగించటం జరిగింది. ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టం పేర్కొన్న ప్రకారం ఎన్.సి.ఇ.ఆర్.టి.చే అభివృద్ధి చేయబడిన అభ్యసన ఫలితాలు ప్రతిబింబించేలా సామర్థ్యాధార ప్రశ్నలను ఇవ్వటం జరిగింది. ప్రశ్నలతో పాటు విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాలలకు సంబంధించిన అభిప్రాయసేకరణకు ప్రశ్నావళిని రూపొందించడం జరిగింది. దేశ వ్యాప్తంగా 35 రాష్ట్రాలు / కేంద్రపాలిత ప్రాంతాలలో 701 జిల్లాల్లో ఒక లక్షా పది వేల పాఠశాలలకు చెందిన 2.2 మిలియన్ల విద్యార్థుల యొక్క అభ్యసస్థాయిలను అంచనావేయటం జరిగింది.

విద్యా సంబంధ విధాన రూపకల్పనకు మరియు దేశ, రాష్ట్ర, జిల్లా స్థాయి నుండి తరగతి స్థాయి వరకు అభ్యసన స్థాయిలను మెరుగుపర్చటానికి తద్వారా నాణ్యతలో గణనీయమైన వృద్ధి సాధించటానికి ఈ సర్వే ఫలితాలు మార్గదర్శకంగా ఉపయోగపడుతాయి.

తెలంగాణ రాష్ట్రంలోని 31 జిల్లాల్లో నిర్వహించిన జాతీయ సాధన సర్వే పరీక్ష (ఎన్.ఎ.ఎస్.)ను దేశ వ్యాప్తంగా నవంబర్ 13, 2017లో 3వ తరగతిలో 1840 పాఠశాలల్లోని 25,910 విద్యార్థుల సామర్థ్యాన్ని, 4928 ఉపాధ్యాయుల అభిప్రాయాలను; 5వ తరగతిలో 1853 పాఠశాలల్లోని 28,709 విద్యార్థుల సామర్థ్యాన్ని, 5134 ఉపాధ్యాయుల అభిప్రాయాలను; 8వ తరగతిలో 1579 పాఠశాలల్లోని 37,659 విద్యార్థుల సామర్థ్యాన్ని, 7270 ఉపాధ్యాయుల అభిప్రాయాలను సేకరించడం జరిగింది.

*** 3, 5, 8 తరగతులలో పరిసరాల విజ్ఞానం, సైన్స్ సబ్జెక్టులలో విద్యార్థుల సరాసరి ప్రగతి వివరాలు :**

| తరగతి | విషయం | స్థాయి | శాతం (%) |
|---|---|---|---|
| 3వ తరగతి | పరిసరాల విజ్ఞానం | రాష్ట్ర స్థాయి సాధన<br>జాతీయ స్థాయి సాధన | 67%<br>65% |
| 5వ తరగతి | పరిసరాల విజ్ఞానం | రాష్ట్ర స్థాయి సాధన<br>జాతీయ స్థాయి సాధన | 54%<br>57% |
| 8వ తరగతి | సామాన్యశాస్త్రం | రాష్ట్ర స్థాయి సాధన<br>జాతీయ స్థాయి సాధన | 38%<br>44% |

- 3వ తరగతి పరిసరాల విజ్ఞానంలో జాతీయ స్థాయి సాధన కంటె రాష్ట్ర స్థాయి సాధన మెరుగ్గా ఉంది.
- 5వ తరగతి పరిసరాల విజ్ఞానంలో రాష్ట్ర స్థాయి 54% గాను, 8వ తరగతి సామాన్య శాస్త్రంలో 38% గాను నమోదయింది. దీన్ని బట్టి 3వ తరగతి నుండి 8వ తరగతి వరకూ వచ్చే కొలది విద్యార్థుల ప్రగతి క్రమంగా క్షీణించింది. అదే విధంగా జాతీయ స్థాయిలో కూడా విద్యార్థుల ప్రగతి లో పై తరగతులకు వెళ్ళే కొలది క్షీణత కన్పించింది.

SCERT TELANGANA

- 3వ తరగతి పరిసరాల విజ్ఞానంలో రాష్ట్ర స్థాయి సాధన జాతీయస్థాయి కంటే మెరుగ్గా ఉండటం అభినందించాల్సిన అంశం.
- 3వ తరగతిలో 67% ఉండగా, 5వ తరగతిలో 54%, 8వ తరగతిలో 38%గా నమోదయ్యింది. అంటే 3 నుండి 5వ తరగతికి 70% తగ్గగా, 5 నుండి 8వ తరగతికి 16% తగ్గింది.

*** 3, 5, 8 తరగతులలో పరిసరాల విజ్ఞానం, సైన్స్ సబ్జెక్టులలో విద్యార్థుల సరాసరి ప్రగతి విస్తరణ :**

| తరగతి | విస్తరణ స్థాయి | విస్తరణ శాతం (%) |
|---|---|---|
| 3వ తరగతి | 30% వరకు | 84% |
| | 30 - 50% వరకు | 15.8% |
| | 50 - 75% వరకు | 34.8% |
| | 75% పైన | 40.9% |
| 5వ తరగతి | 30% వరకు | 18.1% |
| | 30 - 50% వరకు | 26.6% |
| | 50 - 75% వరకు | 34.5% |
| | 75% పైన | 20.8% |
| 8వ తరగతి | 30% వరకు | 40.3% |
| | 30 - 50% వరకు | 36.3% |
| | 50 - 75% వరకు | 19.25% |
| | 75% పైన | 4.2% |

- 3వ తరగతిలో 75% పైన ప్రశ్నలకు సరిగ్గా సమాధానాలు రాసిన వారి శాతం సుమారు 41% కాగా 5వ తరగతి 21% మంది విద్యార్థులు 75% ప్రశ్నలకు సరయిన సమాధానాలు రాయగలిగారు. అదే 8వ తరగతిలో 75% ప్రశ్నలకు కేవలం 4.2% విద్యార్థులు సమాధానాలు రాయగలిగారు.
- దీన్ని బట్టి 3వ తరగతి నుండి 8వ తరగతికి వచ్చే సరికి 75% ప్రశ్నలకు సరైన సమాధానాలు రాయగల్గిన విద్యార్థుల సంఖ్య గణనీయంగా పడిపోయింది / తగ్గింది.

*** 8వ తరగతి సైన్స్‌లో సరయిన జవాబులు గుర్తించిన వారు 38%**

**8వ తరగతి సైన్స్‌లో విద్యార్థుల ప్రగతి ఫలితాల వివరాలు :**

**బాలురు, బాలికల వారీగా**

* సర్వేలో సాధనా పరీక్షకు హాజరైన మొత్తం విద్యార్థులలో 54% బాలురు; 46% బాలికలు కలరు.

- రాష్ట్ర స్థాయిలో బాలుర ప్రగతి : 38%

  రాష్ట్ర స్థాయిలో బాలికల ప్రగతి : 38%



SCERT TELANGANA

- జాతీయ స్థాయిలో బాలుర ప్రగతి : 44%

  జాతీయ స్థాయిలో బాలికల ప్రగతి : 44%

- 8వ తరగతి సైన్స్‌లో రాష్ట్ర స్థాయిలో జాతీయ స్థాయిలో కూడా బాల బాలికల ప్రగతి సమానంగా ఉంది. కాని జాతీయ స్థాయి ప్రగతి రాష్ట్ర స్థాయి ప్రగతి కంటే 6% అధికంగా ఉంది.

### పట్టణ, గ్రామీణ వారీగా

* సాధనా పరీక్షకు హాజరైన విద్యార్థులలో 20% పట్టణ ప్రాంతానికి, 80% గ్రామీణ ప్రాంతానికి చెందినవారు.

- రాష్ట్ర స్థాయిలో గ్రామీణ ప్రాంతం : 38%

  రాష్ట్ర స్థాయిలో పట్టణ ప్రాంతం : 37%

- జాతీయ స్థాయిలో గ్రామీణ ప్రాంతం : 45%

  జాతీయ స్థాయిలో పట్టణ ప్రాంతం : 41%

- రాష్ట్ర స్థాయి మరియు జాతీయ స్థాయిలో గ్రామీణ ప్రాంతపు విద్యార్థులు స్థాయి పట్టణ ప్రాంత విద్యార్థుల కంటే ప్రగతి మెరుగ్గా ఉంది. అదే విధంగా జాతీయ స్థాయిలో కంటే రాష్ట్ర స్థాయిలో గ్రామీణ మరియు పట్టణ ప్రాంత విద్యార్థులు వెనుకబడి ఉన్నారు.

### పాఠశాల యాజమాన్య వారీగా

* సాధనా పరీక్షకు హాజరైన విద్యార్థులలో ప్రభుత్వ పాఠశాలలకు చెందినవారు 80%, ఎయిడెడ్ పాఠశాలలకు చెందినవారు 20% కలరు.

- రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలు : 38%

  రాష్ట్ర స్థాయిలో ఎయిడెడ్ పాఠశాలలు : 36%

- జాతీయ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలు : 45%

  జాతీయ స్థాయిలో ఎయిడెడ్ పాఠశాలలు : 42%

- 8వ తరగతి సామాన్యశాస్త్రంలో రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలో ఎయిడెడ్ పాఠశాలలోని విద్యార్థుల కంటే ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రగతి మెరుగ్గా ఉంది. అదే విధంగా జాతీయ స్థాయిలో కంటే రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వ మరియు ఎయిడెడ్ పాఠశాల విద్యార్థులు వెనుకబడి ఉన్నారు.

### సామాజిక గ్రూపుల వారీగా

* సాధనా పరీక్షలో పాల్గొనిన విద్యార్థులు షెడ్యూల్డ్ కులాలు 16%; షెడ్యూల్డ్ తెగలు 26%; వెనుకబడిన తరగతులు 52%, ఇతరాలు 6% కలరు.

- రాష్ట్ర స్థాయిలో షెడ్యూల్డ్ కులాలు : 36%

  రాష్ట్ర స్థాయిలో షెడ్యూల్డ్ తెగలు : 35%

  రాష్ట్ర స్థాయిలో వెనుకబడిన తరగతులు : 39%

  రాష్ట్ర స్థాయిలో ఇతరులు : 38%



SCERT TELANGANA

- జాతీయ స్థాయిలో షెడ్యూల్డ్ కులాలు : 43%

  జాతీయ స్థాయిలో షెడ్యూల్డ్ తెగలు : 42%

  జాతీయ స్థాయిలో వెనుకబడిన తరగతులు : 46%

  జాతీయ స్థాయిలో ఇతరులు : 44%

- సామాజిక గ్రూపుల వారీగా విద్యార్థుల ప్రగతిని పరిశీలిస్తే రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలో వెనుకబడిన తరగతుల (బి.సి.) విద్యార్థుల ప్రగతి ఇతర సామాజిక వర్గాల విద్యార్థులతో పోలిస్తే మెరుగ్గా ఉన్నారు.
- జాతీయ స్థాయిలో సామాజిక వర్గాల వారీగా రాష్ట్ర స్థాయి విద్యార్థుల కంటే మెరుగ్గా ఉన్నారు.

### పాఠశాలల గురించి విద్యార్థులు వెలిబుచ్చిన అభిప్రాయాలు

- 8వ తరగతిలో 96% విద్యార్థులు పాఠశాలలకు రావటానికి ఇష్టపడుతున్నారు.
- 35% విద్యార్థులు పాఠశాలకు రావడానికి ప్రయాణం కష్టమవుతున్నదని అభిప్రాయపడ్డారు.
- 89% విద్యార్థులు తరగతి గదిలో ఉపాధ్యాయులు బోధిస్తున్నది అర్థమవుతున్నదని తెలిపారు.
- 57% విద్యార్థులు తరగతి గదిలో ఉపాధ్యాయులు ఉపయోగించే భాష, ఇంట్లో ఉపయోగించే భాష ఒకేలా ఉందని తెలిపారు.
- 82% విద్యార్థులు ఆటల పీరియడ్‌లో ఆటలు ఆడుతున్నామని తెలిపారు.

### ఉపాధ్యాయుల అభిప్రాయాలు

- 90% ఉపాధ్యాయులు తాము ఉన్నత తరగతులలో అభ్యసించిన సబ్జెక్టులనే నిర్వహిస్తున్నామని తెలిపారు.
- 72% ఉపాధ్యాయులు తమకు పాఠ్యప్రణాళిక లక్ష్యాలు (Curricular goals) పూర్తిగా తెలుసునని తెలిపారు.
- 86% ఉపాధ్యాయులు బోధనకు అవసరమైన బోధనాభ్యసన సామగ్రి తగినంతగా సరఫరా చేశారని తెలిపారు.
- 24% ఉపాధ్యాయులు పనిభారం చాలా ఎక్కువగా ఉందని అభిప్రాయపడ్డారు.
- 62% ఉపాధ్యాయులు తమ వృత్తి, ఉద్యోగంపట్ల పూర్తిస్థాయిలో సంతృప్తి చెందుతున్నామని తెలిపారు.
- 83% ఉపాధ్యాయులు తాము పనిచేసేచోట తగినంత / సరిపోయినంత స్థలం ఉందని తెలిపారు.
- 26% ఉపాధ్యాయులు పాఠశాల భవనాలకు పెద్ద ఎత్తున మరమ్మత్తులు అవసరమని తెలిపారు.
- 21% ఉపాధ్యాయులు పాఠశాలల్లో తాగునీరు వసతులు లేవని తెలిపారు.
- 19% ఉపాధ్యాయులు పాఠశాలల్లో తగినంత టాయిలెట్ వసతులు లేవని తెలిపారు.
- 10% ఉపాధ్యాయులు పాఠశాలల్లో విద్యుత్ సౌకర్యం లేదని తెలిపారు.

SCERT TELANGANA

## ఉపాధ్యాయులు తరగతి గదులలో విద్యార్థులను అంచనా వేసే విధానం, తల్లిదండ్రుల జోక్యంపై ఉపాధ్యాయుల అభిప్రాయాలు

| అంచనా విధానం | ఎప్పుడూ కాదు | కొన్ని పాఠ్యాంశాలకు | దాదాపు ప్రతీ పాఠ్యాంశానికి |
|---|---|---|---|
| మౌఖిక పరీక్షలు | 4 | 17 | 79 |
| రాత పరీక్షలు | 1 | 30 | 69 |
| బహుళైచ్ఛిక ప్రశ్నలు | 3 | 31 | 67 |
| పరిశీలనలు | 1 | 16 | 83 |
| ఇంటిపని | 2 | 18 | 80 |
| విద్యార్థుల స్వీయ అంచనా | 4 | 34 | 62 |
| ప్రాజెక్టు పనులు | 2 | 54 | 44 |
| సమవయస్కుల అంచనా | 7 | 56 | 37 |
| పోర్ట్ ఫోలియోలు | 18 | 55 | 28 |

- విద్యార్థుల ప్రగతి సాధనలో తల్లిదండ్రుల సహకారం
  - తక్కువ : 42%
  - మధ్యస్థం : 47%
  - ఎక్కువ : 11%
- పాఠశాల కార్యక్రమాలలో తల్లిదండ్రుల భాగస్వామ్యం
  - తక్కువ : 55%
  - మధ్యస్థం : 37%
  - ఎక్కువ : 8%

SCERT TELANGANA

## ప్రధానోపాధ్యాయుల ప్రతిస్పందనలు

తక్కువ లేదా సరిపడునంత లేకపోవడం వల్ల పాఠశాల కార్యక్రమాలు ప్రభావితం కావడం.

| ప్రతిస్పందనలు | ప్రభావం చూపలేదు | పాక్షిక ప్రభావం | ప్రభావం చూపింది |
|---|---|---|---|
| బోధనా సామగ్రి కొరత | 50 | 30 | 20 |
| బోధనా సిబ్బంది కొరత | 51 | 38 | 11 |
| తగిన అర్హతగల బోధన సిబ్బంది కొరత | 81 | 11 | 08 |
| సహాయ సిబ్బంది లేకపోవడం | 46 | 34 | 20 |
| సరిపోను లేదా తక్కువ అర్హతగల సహాయ సిబ్బంది | 63 | 22 | 15 |
| బోధనాభ్యసనకు వాడే దృశ్య శ్రవణ వనరుల కొరత | 31 | 49 | 20 |
| సబ్జెక్టు బోధనకు సరిపడే గ్రంథాలయ వనరుల కొరత | 32 | 53 | 15 |
| విద్యార్థులలో క్రమశిక్షణ కొరవడడం | 42 | 32 | 26 |

ప్రధానోపాధ్యాయుల ప్రతిస్పందన ప్రకారం ఎక్కువ మంది ప్రధానోపాధ్యాయులు పాఠశాలలో సహాయ సిబ్బంది లేకపోవడం, టి.ఎల్.ఎమ్. కొరత, గ్రంథాలయ వనరుల కొరత మరియు విద్యార్థులలో క్రమ శిక్షణ కొరవవడం వంటివి పాఠశాల కార్యక్రమాలపై ఎక్కువ ప్రభావం చూపిస్తున్నాయని అభిప్రాయ పడ్డారు.

## 8వ తరగతిలో జిల్లాల వారీగా ప్రగతి

| క్ర.సం. | జిల్లా పేరు | జిల్లా సరాసరి శాతం | క్ర.సం. | జిల్లా పేరు | జిల్లా సరాసరి శాతం |
|---|---|---|---|---|---|
| 1. | సిద్ధిపేట | 49 | 16. | మహబూబ్ నగర్ | 41 |
| 2. | సంగారెడ్డి | 47 | 17. | మేడ్చెల్ మల్కాజ్‌గిరి | 41 |
| 3. | నిజామాబాద్ | 46 | 18. | రాజన్న సిరిసిల్ల | 41 |
| 4. | మంచిర్యాల | 45 | 19. | కొమ్రంభీంఆసిఫాబాద్ | 41 |
| 5. | ఖమ్మం | 45 | 20. | నాగర్‌కర్నూల్ | 41 |
| 6. | రంగారెడ్డి | 44 | 21. | జగిత్యాల్ | 40 |
| 7. | నిర్మల్ | 44 | 22. | వికారాబాద్ | 40 |
| 8. | కామారెడ్డి | 44 | 23. | నల్గొండ | 39 |
| 9. | హైదరాబాద్ | 44 | 24. | వరంగల్ (గ్రామం) | 39 |
| 10. | వరంగల్ (పట్టణం) | 44 | 25. | మెదక్ | 39 |
| 11. | జనగాం | 42 | 26. | భద్రాద్రి కొత్తగూడెం | 39 |
| 12. | పెద్దపల్లి | 42 | 27. | సూర్యాపేట | 39 |
| 13. | జోగులాంబగద్వాల | 42 | 28. | యాదాద్రి | 39 |
| 14. | వనపర్తి | 42 | 29. | జయశంకర్ భూపాల్‌పల్లి | 38 |
| 15. | కరీంగనర్ | 42 | 30. | మహబూబాబాద్ | 37 |
| | | | 31. | అదిలాబాద్ | 35 |

8వ తరగతి సామాన్యశాస్త్రంలో జిల్లాల వారి ప్రగతిలో సిద్దిపేట, సంగారెడ్డి, నిజామాబాద్, మంచిర్యాల, ఖమ్మం మరియు జిల్లాలు (45% - 49%) వరుసగా మొదటి '5' స్థానాలలో ఉండగా, సూర్యాపేట, యాదాద్రి, జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్ మరియు అదిలాబాద్ జిల్లాలు చివరి '5' స్థానాలలో (35% - 39%) నిలిచాయి.



SCERT TELANGANA

## అభ్యసన ఫలితాలలో రాష్ట్రస్థాయి ప్రగతి వివరాలు

| అంశం | సరాసరి ప్రగతి శాతం (%) |
|---|---|
| • లక్షణాలు / ధర్మాల ఆధారంగా వస్తువులు మరియు జీవులను వర్గీకరిస్తారు. | 37% |
| • ప్రశ్నలకు జవాబుల కొరకు సరళమైన అన్వేషణలు, పరిశోధనలు నిర్వహిస్తారు. | 23% |
| • వివిధ ప్రక్రియలు మరియు దృగ్విషయాలకు కారణాలతో సంబంధాలు తెలుపుతారు. | 47% |
| • కొలతలు మరియు లెక్కించడం ఉదా॥ ఉష్ణోగ్రత, నాడీస్పందన, చలించే వస్తువుల వేగం, సాధారణలోలకం యొక్క కాల వ్యవధి ఇతరములు. | 35% |
| • గ్రాఫ్ లను గీసి, వ్యాఖ్యానిస్తారు. | 34% |
| • పరిసరాలలో లభించే సామగ్రిని ఉపయోగించి నమూనాలు తయారుచేసి, వాటి పనితీరును వివరిస్తారు. | 31% |
| • పదార్థాలు, జీవులు మరియు ప్రక్రియలలో భేదాలను గుర్తిస్తారు. | 34% |
| • వివిధ ప్రక్రియలు మరియు దృగ్విషయాలకు కారణాలతో సంబంధాలు గుర్తిస్తారు. | 44% |
| • వివిధ ప్రక్రియలు మరియు దృగ్విషయాలను వివరిస్తారు. | 36% |
| • పతన కోణం, పరావర్తన కోణం వంటి వాటిని కొలుస్తారు. | 33% |
| • అభ్యసించిన శాస్త్రీయ భావనలను దైనందిన జీవితంలో వినియోగిస్తారు. | 42% |
| • వాతావరణాన్ని పరిరక్షించుటకు ప్రయత్నాలు చేస్తారు. | 55% |

రాష్ట్ర స్థాయి అభ్యసన ఫలితాలలో "వాతావరణాన్ని పరిరక్షించుటకు ప్రయత్నాలు చేస్తారు" అనే అంశంలో 55% విద్యార్థులు ప్రగతిని కనబరిచారు. తర్వాత "వివిధ ప్రక్రియలు మరియు దృగ్విషయాలను కారణాలతో సంబంధాలను గుర్తిస్తారు" అనే అంశంలో సుమారు 47% ప్రగతి కనబరిచారు. రాష్ట్ర స్థాయిలో విద్యార్థులు కనిష్ట ప్రగతి (23%)ని సాధించిన అంశం – ప్రశ్నలకు జవాబుల కొరకు సరళమైన అన్వేషణలు, పరిశోధనలు నిర్వహిస్తారు.

## అత్యధిక ప్రగతి గల అభ్యసన ఫలితాలు

| | |
|---|---|
| • వివిధ సమస్యల వారీ ప్రజల ఆహారపు అవసరాలను వివరించడం, జంతువులు / పక్షులు, ఆహారము మరియు నీటి అందుబాటు మరియు ఇంటిలో, పరిసరాలలో నీటి ఉపయోగము. | 72% |
| • చెడు / మంచి స్పర్శపై అభిప్రాయం, లింగ ప్రాతిపదికన కుటుంబంలో పనులు / ఆటలు / ఆహారం వంటి సాధారణీకరణలను కుటుంబంలో, పాఠశాలలో నీరు మరియు ఆహారం దుర్వినియోగం / వ్యర్థంచేయడం. | 76% |

## అతి తక్కువ ప్రగతి గల అభ్యసన ఫలితాలు

| | |
|---|---|
| • ప్రశ్నలకు, జవాబుల కొరకు సరళమైన అన్వేషణలు, పరిశోధనలు నిర్వహిస్తారు. | 23% |



SCERT TELANGANA

## 10వ తరగతి విద్యార్థుల NAS ఫలితాల విశ్లేషణ

**NCERT ఆధ్వర్యంలో National Achievement Survey రాష్ట్రంలోని 31 జిల్లాల్లోని 80 పాఠశాలల్లో పదవ తరగతి చదివే 2589 విద్యార్థులకు నిర్వహించడం జరిగింది.**

విద్యార్థుల ప్రగతి శాతం జిల్లాల వారీగా కింద సూచించిన విధంగా కలదు.

| క్ర.సం. | జిల్లా పేరు | ప్రగతి శాతం | 0-35% | 36-50% | 51-75% | 76-100% |
|---|---|---|---|---|---|---|
| * | రాష్ట్ర సరాసరి శాతం | **37.05%** | **52.69%** | **33.88%** | **12.67%** | **0.77%** |
| 1 | వరంగల్ (పట్టణ) | 42.81 | 37.45 | 35.1 | 23.92 | 3.53 |
| 2 | సిద్ధిపేట | 40.91 | 40.79 | 35.53 | 23.12 | 0.56 |
| 3 | కరీంనగర్ | 40.75 | 44.13 | 33.48 | 20.22 | 2.17 |
| 4 | మేడ్చెల్ – మల్కాజ్‌గిరి | 39.42 | 48.26 | 30.43 | 19.387 | 1.94 |
| 5 | సంగారెడ్డి | 38.94 | 44.84 | 37.72 | 16.37 | 1.07 |
| 6 | మంచిర్యాల | 38.84 | 46.61 | 34.86 | 17.93 | 0.6 |
| 7 | రాజన్న సిరిసిల్ల | 38.39 | 47.47 | 37.14 | 14.29 | 1.1 |
| 8 | రంగారెడ్డి | 38.19 | 46.46 | 37.48 | 14.72 | 1.34 |
| 9 | హైదరాబాద్ | 38.02 | 49.62 | 35.38 | 13.46 | 1.54 |
| 10 | జనగాం | 37.89 | 50.32 | 32.77 | 16.28 | 0.63 |
| 11 | జయశంకర్ భూపాల్‌పల్లి | 37.81 | 49.75 | 35.32 | 14.68 | 0.25 |
| 12 | మహబూబ్‌నగర్ | 37.79 | 53.29 | 30.97 | 14.71 | 1.04 |
| 13 | ఖమ్మం | 37.55 | 51.83 | 36.42 | 10.02 | 1.73 |
| 14 | వరంగల్ (గ్రామీణ) | 37.42 | 50.77 | 36.7 | 12.31 | 0.22 |
| 15 | సూర్యాపేట | 37.32 | 53.44 | 33.01 | 11.79 | 1.77 |
| 16 | నిజామాబాద్ | 37.14 | 51.39 | 35.06 | 13.17 | 0.37 |
| 17 | మహబూబాబాద్ | 36.85 | 53.17 | 35.52 | 10.91 | 0.4 |
| 18 | నాగర్‌కర్నూల్ | 36.61 | 55.33 | 31.21 | 13.08 | 0.37 |
| 19 | కామారెడ్డి | 36.52 | 53.16 | 35.13 | 11.34 | 0.37 |
| 20 | పెద్దపల్లి | 36.13 | 52.22 | 38.05 | 9.51 | 0.21 |
| 21 | భద్రాద్రి కొత్తగూడెం | 36.11 | 54.1 | 38.1 | 7.62 | 0.19 |
| 22 | నల్గొండ | 36.06 | 55.06 | 33.27 | 10.89 | 0.78 |
| 23 | జోగులాంబ గద్వాల | 35.75 | 54.84 | 35.67 | 9.3 | 0.19 |
| 24 | వనపర్తి | 35.13 | 58.84 | 33.41 | 7.76 | – |
| 25 | యాదాద్రి భువనగిరి | 34.81 | 62.72 | 28.6 | 7.89 | 0.79 |
| 26 | నిర్మల్ | 34.71 | 57.87 | 33.71 | 80.24 | 0.19 |
| 27 | మెదక్ | 34.58 | 61.26 | 29.73 | 8.83 | 0.18 |
| 28 | జగిత్యాల | 34.39 | 61.41 | 30.51 | 7.88 | 0.2 |
| 29 | కొమ్రంభీంఆసిఫాబాద్ | 34.25 | 61.57 | 31.17 | 7.27 | – |
| 30 | వికారాబాద్ | 34.16 | 62.5 | 30.36 | 7.14 | – |
| 31 | అదిలాబాద్ | 33.94 | 61.06 | 29.68 | 9.26 | – |

10వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన ఎన్.ఎ.ఎస్. పరీక్ష ఫలితాలలో రాష్ట్ర స్థాయి సరాసరి ప్రగతి 37.05%. అయితే వరంగల్ (పట్టణ), సిద్ధిపేట, కరీంనగర్, మేడ్చల్ – మల్కాజిగిరి, సంగారెడ్డి, హైద్రాబాద్, రంగారెడ్డి, రాజన్న సిరిసిల్ల, మంచిర్యాల జిల్లాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి సరాసరి కంటే కాస్త మెరుగైన ఫలితాలు కనబరిచారు. రాష్ట్ర సరాసరి శాతం కంటే తక్కువ ప్రగతి సాధించిన జిల్లాలు; కొమ్రం భీం, ఆదిలాబాద్, వికారాబాద్, జగిత్యాల, మెదక్. ఈ జిల్లాలోని విద్యార్థులెవరు కూడా 76% కంటే ఎక్కువ ప్రశ్నలకు సమాధానాలు రాయలేదు.



SCERT TELANGANA

## ఇతివృత్తం (పాఠ్యాంశం) వారిగా విద్యార్థుల ప్రగతి

| క్ర.సం. | జిల్లా పేరు | ఆహారం | పదార్థాలు | జీవుల ప్రపంచం | వస్తువుల చలనం – ప్రజల ఆలోచనలు | వస్తువులు ఎలా పనిచేస్తాయి? | సహజ దృగ్వి-షయాలు | సహజ వనరులు |
|---|---|---|---|---|---|---|---|---|
| * | **రాష్ట్ర స్థాయి** | **40.98** | **34.92** | **43.42** | **35.68** | **30.62** | **29.19** | **42.67** |
| 1. | ఖమ్మం | 39.92 | 34.96 | 42.52 | 37.21 | 33.52 | 30.82 | 41.52 |
| 2. | భద్రాద్రి కొత్తగూడెం | 43.70 | 32.90 | 42.94 | 35.33 | 29.56 | 28.88 | 42.67 |
| 3. | మహబూబాబాద్ | 40.75 | 34.76 | 43.11 | 35.93 | 32.98 | 27.82 | 43.06 |
| 4. | జయశంకర్ భూపాల్‌పల్లి | 41.24 | 36.04 | 44.82 | 36.15 | 27.25 | 28.57 | 44.78 |
| 5. | రంగారెడ్డి | 39.16 | 35.82 | 45.63 | 35.21 | 29.12 | 32.33 | 49.24 |
| 6. | జనగాం | 39.96 | 35.77 | 43.86 | 37.60 | 35.96 | 29.25 | 41.65 |
| 7. | నల్గొండ | 38.21 | 34.09 | 41.72 | 35.14 | 28.41 | 29.65 | 41.15 |
| 8. | హైదరాబాద్ | 40.88 | 36.16 | 45.36 | 34.90 | 31.24 | 30.77 | 45.87 |
| 9. | సంగారెడ్డి | 41.00 | 36.62 | 47.15 | 35.20 | 33.57 | 30.82 | 44.04 |
| 10. | వనపర్తి | 42.84 | 33.51 | 39.73 | 34.71 | 28.67 | 26.82 | 43.00 |
| 11. | వికారాబాద్ | 39.84 | 31.37 | 40.43 | 34.25 | 29.24 | 26.10 | 38.69 |
| 12. | జగిత్యాల | 37.78 | 32.30 | 39.28 | 34.75 | 31.35 | 26.06 | 41.52 |
| 13. | అదిలాబాద్ | 38.11 | 32.33 | 39.57 | 32.90 | 30.16 | 25.36 | 37.71 |
| 14. | కామారెడ్డి | 38.51 | 34.76 | 42.93 | 34.86 | 31.53 | 28.55 | 41.64 |
| 15. | జోగులాంబ గద్వాల | 40.23 | 33.44 | 42.90 | 34.11 | 30.60 | 25.90 | 42.60 |
| 16. | కరీంనగర్ | 40.48 | 38.65 | 48.80 | 37.42 | 30.30 | 33.93 | 46.85 |
| 17. | వరంగల్ (పట్టణ) | 42.43 | 41.44 | 49.38 | 40.06 | 32.78 | 36.61 | 45.29 |
| 18. | కొమ్రంభీంఅసిఫాబాద్ | 40.50 | 32.55 | 40.31 | 3.44 | 27.63 | 24.68 | 36.42 |
| 19. | రాజన్న సిరిసిల్ల | 42.64 | 36.04 | 45.29 | 36.36 | 27.86 | 30.67 | 47.14 |
| 20. | యాదాద్రి భువనగిరి | 36.37 | 32.72 | 40.07 | 33.98 | 31.75 | 28.14 | 39.05 |
| 21. | నాగర్‌కర్నూల్ | 41.94 | 34.50 | 42.60 | 36.12 | 30.61 | 26.77 | 42.90 |
| 22. | సూర్యాపేట | 45.85 | 35.14 | 43.22 | 35.65 | 29.69 | 29.74 | 43.91 |
| 23. | మేడ్చల్ – మల్కాజ్‌గిరి | 43.53 | 37.73 | 45.57 | 36.36 | 30.87 | 33.44 | 45.93 |
| 24. | మంచిర్యాల | 39.44 | 37.19 | 45.50 | 37.31 | 29.86 | 30.05 | 45.12 |
| 25. | మెదక్ | 38.92 | 32.74 | 39.29 | 34.25 | 29.43 | 27.89 | 40.18 |
| 26. | వరంగల్ (గ్రామీణ) | 43.52 | 35.21 | 43.72 | 36.18 | 31.89 | 28.53 | 46.81 |
| 27. | నిర్మల్ | 38.69 | 32.42 | 41.56 | 34.05 | 29.89 | 25.74 | 38.58 |
| 28. | మహబూబ్‌నగర్ | 43.77 | 35.63 | 43.36 | 37.33 | 32.87 | 31.45 | 42.73 |
| 29. | సిద్ధిపేట | 46.24 | 39.03 | 49.09 | 38.56 | 32.17 | 31.00 | 42.01 |
| 30. | పెద్దపల్లి | 41.06 | 33.39 | 42.85 | 34.43 | 29.09 | 29.58 | 40.59 |
| 31. | నిజామాబాద్ | 42.93 | 33.90 | 44.09 | 36.70 | 28.19 | 29.24 | 42.02 |



SCERT TELANGANA

ఇతి వృత్తాల ఆధారంగా రాష్ట్ర స్థాయిలో "జీవుల ప్రపంచం" (43.42%), "సహజవనరులు" (42.67%) అనే ఇతివృత్తాలపై అడిగిన ప్రశ్నలకు ఎక్కువ మంది విద్యార్థులు సమాధానాలు రాశారు. కనిష్ఠ స్థాయిలో (29%) సహజ దృగ్విషయాలు, వస్తువులు ఎలా పనిచేస్తాయి (30.62%) అనే ఇతివృత్తాలలో అడిగిన ప్రశ్నలకు సమాధానాలు రాశారు. రాష్ట్ర స్థాయి ప్రగతితో పోలిస్తే మెరుగైన ఫలితాలు సాధించిన జిల్లాలు వరుసగా సిద్ధిపేట, సంగారెడ్డి, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల.

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కంటే ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు మెరుగైన ఫలితాలను కనబరిచారు.

సిద్దిపేట, వరంగల్ (పట్టణ) మంచిర్యాల రాజన్న సిరిసిల్ల జిల్లాలలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మెరుగైన ఫలితాలు కనబరిచారు. ఖమ్మం, అదిలాబాద్, వికారాబాద్, జగిత్యాల జిల్లాల విద్యార్థులు తక్కువ ప్రగతి చూపారు.

- ప్రైవేటు పాఠశాలల విద్యార్థులలో ఎక్కువ ప్రగతిని కనబరిచిన జిల్లాలు, సిద్ధిపేట, కరీంనగర్, వరంగల్ (పట్టణ), జనగాం; తక్కువ ప్రగతిని సాధించిన జిల్లాలు ఆదిలాబాద్, జగిత్యాల, వికారాబాద్, యాదాద్రి.

- జనగాం, మంచిర్యాల జిల్లాలలో ఎస్.సి. విద్యార్థులు ఎక్కువ ప్రగతి సాధించగా; హైదరాబాద్, మేడ్చెల్ జిల్లాల విద్యార్థులు తక్కువ ప్రగతిని సాధించారు.

- ఎస్.టి. విద్యార్థులలో ఎక్కువ ప్రగతిని సాధించింది మహబూబాబాద్, భద్రాద్రి; తక్కువ ప్రగతిని సాధించింది రంగారెడ్డి, వనపర్తి, హైదరాబాద్.

- అతి తక్కువ ప్రగతి సాధించిన జిల్లాలు కొమ్రం భీం, నిర్మల్, ఆదిలాబాద్ మరియు నాగర్ కర్నూల్.

SCERT TELANGANA

## లింగ, ప్రాంతాల, యాజమాన్య, సామాజిక వర్గాల వారీగా ప్రగతి వివరాలు

| క్ర.సం. | జిల్లా పేరు | బాలురు | బాలికలు | గ్రామీణ | పట్టణ | ప్రభుత్వ | ప్రభుత్వ ఎయిడెడ్ | ప్రైవేటు | ఎస్.సి. | ఎస్.టి. | బి.సి. | ఓ.సి. |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1. | ఖమ్మం | 37.50 | 37.23 | 34.53 | 41.58 | 29.53 | 32.67 | 42.75 | 19.07 | 21.32 | 47.24 | 12.40 |
| 2. | భద్రాద్రి కొత్తగూడెం | 35.80 | 36.45 | 36.21 | 35.77 | 34.68 | 34.06 | 40.32 | 16.40 | 43.27 | 34.20 | 6.13 |
| 3. | మహబూబాబాద్ | 37.01 | 36.72 | 36.30 | 40.02 | 35.69 | – | 42.25 | 1308 | 44.23 | 39.89 | 2.80 |
| 4. | జయశంకర్ భూపాల్‌పల్లి | 38.75 | 37.07 | 37.91 | 36.88 | 36.83 | – | 41.17 | 21.77 | 17.40 | 54.69 | 6.14 |
| 5. | రంగారెడ్డి | 37.75 | 38.72 | 35.10 | 40.57 | 33.02 | – | 40.31 | 17.04 | 9.06 | 51.27 | 22.63 |
| 6. | జనగాం | 35.76 | 39.84 | 37.51 | 40.07 | 36.01 | 32.50 | 43.84 | 24.60 | 15.02 | 55.91 | 4.47 |
| 7. | నల్గొండ | 35.89 | 36.26 | 34.04 | 39.70 | 33.17 | 41.88 | 40.17 | 20.08 | 15.63 | 54.22 | 10.08 |
| 8. | హైదరాబాద్ | 37.63 | 38.33 | 37.65 | 59.07 | 36.38 | 35.16 | 38.25 | 9.35 | 1.82 | 45.62 | 43.21 |
| 9. | సంగారెడ్డి | 37.58 | 40.13 | 38.71 | 39.47 | 37.40 | – | 41.79 | 21.78 | 8.80 | 58.49 | 10.93 |
| 10. | వనపర్తి | 35.05 | 35.19 | 35.07 | 35.67 | 33.46 | – | 40.54 | 17.18 | 7.61 | 68.62 | 6.59 |
| 11. | వికారాబాద్ | 34.42 | 33.95 | 33.51 | 36.27 | 33.43 | 35.80 | 37.18 | 22.16 | 15.46 | 52.52 | 9.86 |
| 12. | జగిత్యాల | 33.36 | 35.25 | 34.44 | 34.28 | 33.31 | – | 36.22 | 17.63 | 2.77 | 71.99 | 7.61 |
| 13. | అదిలాబాద్ | 32.87 | 34.73 | 34.30 | 33.06 | 33.19 | 25.33 | 36.71 | 12.23 | 35.39 | 40.42 | 11.96 |
| 14. | కామారెడ్డి | 37.11 | 36.03 | 36.37 | 37.55 | 35.69 | – | 39.67 | 17.87 | 10.93 | 61.77 | 9.43 |
| 15. | జోగులాంబ గద్వాల | 36.16 | 35.45 | 35.79 | 35.60 | 34.96 | 33.33 | 37.80 | 22.36 | 0.89 | 69.94 | 6.81 |
| 16. | కరీంనగర్ | 40.20 | 41.28 | 38.82 | 43.43 | 35.22 | 37.68 | 45.28 | 20.81 | 2.18 | 61.75 | 15.26 |
| 17. | వరంగల్ (పట్టణ) | 43.24 | 42.35 | 38.22 | 44.00 | 37.26 | 42.26 | 45.66 | 18.66 | 5.14 | 59.94 | 16.25 |

SCERT TELANGANA

| క్ర.సం. | జిల్లా పేరు | బాలురు | బాలికలు | గ్రామీణ | పట్టణ | ప్రభుత్వ | ప్రభుత్వ ఎయిడెడ్ | ప్రైవేటు | ఎస్.సి. | ఎస్.టి. | బి.సి. | ఓ.సి. |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 18. | కొమ్రంభీంఅసిఫాబాద్ | 35.29 | 33.50 | 33.66 | 36.99 | 33.36 | 32.06 | 39.74 | 18.39 | 27.03 | 44.61 | 9.98 |
| 19. | రాజన్న సిరిసిల్ల | 36.80 | 39.78 | 39.15 | 36.53 | 38.66 | – | 37.64 | 22.14 | 5.30 | 67.09 | 5.47 |
| 20. | యాదాద్రి భువనగిరి | 33.44 | 36.03 | 34.32 | 36.73 | 33.32 | – | 37.85 | 20.40 | 8.33 | 61.24 | 10.02 |
| 21. | నాగర్‌కర్నూల్ | 35.81 | 37.25 | 36.11 | 37.75 | 34.88 | – | 41.23 | 22.78 | 11.61 | 59.27 | 6.33 |
| 22. | సూర్యాపేట | 37.09 | 37.53 | 36.69 | 38.72 | 35.38 | 34.55 | 40.58 | 18.63 | 16.65 | 55.86 | 8.86 |
| 23. | మేడ్చెల్ – మల్కాజ్‌గిరి | 39.03 | 39.82 | 37.17 | 39.98 | 32.40 | – | 40.88 | 15.33 | 3.54 | 54.20 | 26.93 |
| 24. | మంచిర్యాల | 37.46 | 39.96 | 39.50 | 37.74 | 38.75 | 35.00 | 39.31 | 28.66 | 6.39 | 58.38 | 6.58 |
| 25. | మెదక్ | 34.82 | 34.37 | 34.57 | 34.67 | 33.67 | 34.67 | 41.61 | 17.49 | 14.47 | 64.41 | 3.63 |
| 26. | వరంగల్ (గ్రామీణ) | 38.61 | 36.46 | 36.72 | 45.09 | 35.43 | – | 41.35 | 21.03 | 22.39 | 51.89 | 4.70 |
| 27. | నిర్మల్ | 33.54 | 35.72 | 34.17 | 35.18 | 33.21 | – | 37.72 | 17.59 | 10.98 | 59.29 | 12.14 |
| 28. | మహబూబ్‌నగర్ | 36.73 | 38.81 | 36.54 | 40.54 | 36.27 | 29.76 | 42.79 | 21.02 | 9.07 | 63.54 | 6.37 |
| 29. | సిద్ధిపేట | 39.29 | 42.29 | 40.14 | 42.88 | 40.08 | – | 44.15 | 19.49 | 3.41 | 66.87 | 10.23 |
| 30. | పెద్దపల్లి | 35.52 | 36.58 | 34.63 | 38.15 | 33.19 | 40.07 | 39.09 | 22.79 | 2.76 | 66.03 | 8.42 |
| 31. | నిజామాబాద్ | 35.98 | 38.24 | 36.78 | 37.94 | 35.99 | 37.12 | 38.42 | 15.75 | 7.20 | 59.35 | 17.17 |

- 10వ తరగతి ఎన్.ఎ.ఎస్. ఫలితాలలో ఎక్కువ మంది బాలురు / బాలికలు ప్రగతి సాధించిన జిల్లాలు వరంగల్ (పట్టణ), కరీంనగర్, సిద్ధిపేట, మేడ్చెల్.
- తక్కువ ప్రగతి సాధించిన జిల్లాలు నిర్మల్, యాదాద్రి, అదిలాబాద్, కొమ్రం భీం.
- పట్టణ ప్రాంత విద్యార్థులలో సిద్దిపేట, వరంగల్ (గ్రామీణ), వరంగల్ (పట్టణ), హైదరాబాద్ మెరుగైన ఫలితాలు సాధించగా; ఆదిలాబాద్, నిర్మల్, కొమ్రం భీం, రాజన్న సిరిసిల్లాలు తక్కువ ప్రగతిని సాధించాయి.
- గ్రామీణ ప్రాంత విద్యార్థులలో సిద్దిపేట, మంచిర్యాల సూర్యాపేట జయంశంకర్ భూపాలపల్లి ఎక్కువ ప్రగతి సాధించగా; పెద్దపల్లి, కొమ్రం భీం, వికారాబాద్, నల్గొండ తక్కువ ప్రగతిని సాధించాయి.



SCERT TELANGANA

# III. ప్రాజెక్టు పనులు

పిల్లలు సహజ వాతావరణంలో తమంతట తాముగా అన్వేషించి, పరిశోధించి, అవసరమగు మరింత సమాచారాన్ని ప్రత్యక్షంగా తెలుసుకుని, తెలుసుకున్న అంశాల ఆధారంగా విశ్లేషించి, నిర్ధారణకు రావడానికి, వ్యక్తపరచడానికి దోహదపడే విధంగా ఉండే పనులే "ప్రాజెక్టు పనులు".

ప్రాజెకు పనులు నిర్వహించడం ద్వారా పిల్లలు ఒకరితో ఒకరు పరస్పరం చర్చించుకోవడం, అనుభవాలను పంచుకోవడం, అభిప్రాయాలను వ్యక్తపరచడం, ఇతరులతో మాట్లాడడం వంటి నైపుణ్యాలతోపాటు అభ్యసనం సహజంగా జరుగుతుంది.

పాఠశాలలో గాని, పాఠశాల వెలుపల గాని విద్యార్థులు ఒక అంశాన్ని సమగ్రంగా కార్యరూపంలో ఆచరించి, ఆచరణ ద్వారా దానిని సాధించే విధానాన్ని "ప్రాజెక్టు పద్ధతి" అంటారు.

విద్యార్థులలో బృంద అభ్యసనాన్ని పెంపొందించుట, నాయకత్వ లక్షణాలను, జీవన నైపుణ్యాలను పెంపొందింపచేయుట, నేర్చుకోవడంలో ఆనందాన్ని పొందడం ద్వారా అభ్యసనం కూడా ఆనందదాయకమైన కార్యక్రమంగా భావించుట ప్రాజెక్టు యొక్క ఉద్దేశ్యము.

ప్రాజెక్టు ద్వారా పిల్లలలో నిశిత పరిశీలన, నిక్కచ్చిగా గమనించడం, ఆలోచించడం, సహనం, ఆత్మనిబ్బరం, సమయస్ఫూర్తి, తోటివారితో కలిసి పనిచేయడం (బృంద స్ఫూర్తి) చేయడం ద్వారా నేర్చుకోవడం, స్వయం అభ్యసనం, నమూనాలు తయారుచేయడం, సమస్యా పరిష్కార నైపుణ్యాలు, నివేదిక సమర్పణ వంటివి విద్యార్థులలో అభివృద్ధిచెందుతాయి.

## ప్రాజెక్టు పనులు ప్రయోజనాలు :

- బోధనాభ్యసన ప్రక్రియలో నూతనత్వం కోసం, యాంత్రికత దూరమగుటకు.
- పిల్లలు స్వేచ్ఛగా, ఆనందంగా తమకు తాము స్వయంగా అభ్యసనం చేయుటకు.
- వివిధ విషయాలను సమగ్రంగా, సమన్వయంతో గ్రహించుటకు.
- తోటి వారితో కలిసి నేర్చుకొనుటకు (Collaborative, Cooperative Learning)
- పరిసరాలలో సహజ వాతావరణంలో సమస్యను పరిష్కరించుటకు.
- పిల్లలలో చేయడం ద్వారా నేర్చుకోవడం వలన కలిగే జ్ఞాన నిర్మాణం కొరకు.
- విలువలు, వైఖరులు, క్రమశిక్షణ పెంపొందుటకు.
- సమాచార నైపుణ్యాలు పెంపొందించుటకు.
- తన నిత్యజీవితంలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించుటకు.
- పాఠ్యపుస్తక పరిధిని దాటి అభ్యసించుటకు.

## ఉత్తమ ప్రాజెక్టుకు ఉండవలసిన లక్షణాలు :

- ప్రాజెక్టు విద్యార్థికి నిజ జీవితంలో ఉపయోగకరంగా ఉండాలి.
- విద్యార్థుల శారీరక, మానసిక స్థాయిలకు అనుగుణంగా ఉండాలి.
- విద్యార్థులు స్వేచ్ఛగా పాల్గొనే విధంగా, ఉత్తేజపరిచే విధంగా ఉండాలి.
- విషయపరమైన, సామర్థ్యాలను పెంపొందించుటకు దోహదకారిగా ఉండాలి.



SCERT TELANGANA

- స్థానిక పరిసరాలకు అనుగుణంగా, ఖర్చులేనివిగా ఉండాలి.
- అన్వేషణకు, పరిశోధనకు, చేయడం ద్వారా నేర్చుకోవడం వంటి ప్రక్రియలకు అనుగుణంగా ఉండాలి.
- ప్రతి ప్రాజెక్టులో నమోదు, విశ్లేషణ, నివేదిక ఉండే విధంగా ఉండాలి.
- బృంద స్ఫూర్తి, చర్చ, స్థానిక పరిసరాలను వినియోగించుకోవడం, పని విభజన, జ్ఞాన తృష్ణ వంటి అంశాలను ప్రతిబింబించే విధంగా ఉండాలి.
- నిర్ణీత సమయంలో పూర్తి చేసే విధంగా ఉండాలి.

## ప్రాజెక్టు పనులు – అపోహలు, వాస్తవాలు :

విద్యార్థుల స్వీయ అభ్యసనను, బృంద స్ఫూర్తిని ప్రతిబింబిస్తూ పిల్లలు ఆనందంగా అభ్యసించుటకు అవకాశం కల్పించే ప్రాజెక్టు పనుల గురించి చాలా మంది ఉపాధ్యాయులకు అపోహలుండడం దురదృష్టకరం వాస్తవానికి, ఈ అభిప్రాయాలు ప్రాజెక్ట్ పనులను నిర్వహించడం ద్వారా ఏర్పడినవి కావు. ఊహాత్మకంగా వచ్చిన అభిప్రాయాలే ఎక్కువ. ఇవి ఒక రకంగా అపోహలుగా భావించవచ్చు. ఇలాంటి అపోహలు వాటికి చెందిన వాస్తవాల గురించి చర్చించుకుందాం.

**అపోహలు :**

1) 6, 7, 8 తరగతులకు ప్రాజెక్ట్ పనులను నిర్వహించడం చాలా కష్టం.
2) కాలాయాపన జరుగుతుంది.
3) ఖర్చుతో కూడుకున్నపని.
4) పాఠ్యాంశాల మీద దృష్టి ఉండదు.
5) విద్యార్థుల యొక్క ఆసక్తి ఇతర అంశాలపై మరలే అవకాశం ఉంటుంది.
6) ఎక్కువ మంది పిల్లలకు నిర్వహించడం కష్టం.
7) ఇంటర్నెట్, గ్రంథాలయం, కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరి.

**వాస్తవాలు :**

1) సరైన ప్రణాళికతో సంసిద్ధుడైన ఉపాధ్యాయులు ప్రాజెక్ట్ పనులు నిర్వహించడం చాలా సులభం.
2) అందుబాటులో ఉన్న వనరులను ఉపయోగించడం అవసరం, కావున ఇది ఖర్చుతో కూడుకున్న పనికాదు.
3) పాఠ్యాంశాలకు అనుబంధంగా ప్రాజెక్ట్ పనులు నిర్వహిస్తాం కాబట్టి, పాఠ్యాంశాలు పూర్తికావనేది అవాస్తవం.
4) సరైన ప్రణాళికతో నిర్ణీత సమయానికల్లా పూర్తిచేయవచ్చు.
5) ప్రాజెక్ట్ పనులు జట్లలో చేస్తాము కావున ఎక్కువ మంది పిల్లలు ఉన్నా చేయవచ్చు.
6) ప్రాజెక్ట్ పనుల నిర్వహణకు తక్కువ సామగ్రి అవసరం, చాలా సందర్భములలో ప్రాజెక్ట్ పనులకు సామాగ్రి అవసరమే ఉండదు.

SCERT TELANGANA

## ప్రాజెక్టు పనుల నిర్వహణ విధానం :

- ప్రాజెక్ట్ పనులు ప్రత్యేక లక్ష్యాల సాధన కొరకు నిర్దేశించబడినవిగా గుర్తించాలి.
- విద్యార్థులకు వ్యక్తిగతంగా లేదా జట్లుగా చేసి ప్రతి జట్టుకు ఒక ప్రాజెక్ట్ లేదా 2, 3, జట్లకు ఒక ప్రాజెక్ట్‌ను కేటాయించవచ్చు.
- ప్రాజెక్ట్ పనులు పూర్తి చేయడానికి నిర్ణీత సమయం ఇవ్వాలి.
- ప్రాజెక్ట్ విద్యార్థి యొక్క మార్కులను, గ్రేడ్‌లను పెంచుటకు అని భావించరాదు.
- ప్రాజెక్ట్ ఏదో విధంగా పూర్తి చేయడం కంటే దాన్ని పూర్తి చేయుటకు అనుసరించే విధానం ముఖ్యమైనదిగా భావించాలి.
- ప్రాజెక్ట్ ప్రారంభం నుండి ముగింపు వరకు ఉపాధ్యాయులు మార్గదర్శకులుగాను, విద్యార్థులతో కలిసి మెలిసి పనిచేసే భాగస్వామిగా ఉంటూ విద్యార్థికి తగిన విధంగా సూచనలు సలహాలు అందిస్తూ ప్రాజెక్ట్ నిర్ణీత సమయంలో పూర్తి చేసే విధంగా స్వేచ్ఛాయుత వాతావరణాన్ని కల్పిస్తూ ఉపాధ్యాయులు నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలి.
- ప్రతి విద్యార్థి తనకు కేటాయించిన ప్రాజెక్ట్ పూర్తయిన పిదప ప్రాజెక్ట్‌కు సంబంధించిన నివేదికను సమర్పించడం మరియు నివేదికపై మాట్లాడడం మరియు చర్చలో పాల్గొనాలి.

## ప్రాజెక్టు పనులు - రకాలు (Types of Projects) :

ప్రాజెక్టులను నిర్వహించే సభ్యుల సంఖ్యను బట్టి, ప్రాజెక్టు స్వభావాన్ని బట్టి, కాల పరిమితిని బట్టి వివిధ రకాలుగా వర్గీకరించవచ్చు.

### I. పాల్గొనే సభ్యుల ఆధారంగా :

పనిచేసే లేదా నిర్వహించే సభ్యుల సంఖ్యను బట్టి ప్రాజెక్టును రెండు రకాలుగా వర్గీకరించవచ్చు.

అవి : 1) వ్యక్తిగత ప్రాజెక్టు

2) జట్టు ప్రాజెక్టు

**ఉదాహరణ :**

1) మీ పాఠశాలలో నిర్వహించే కంపోస్టు గుంతపై ఒక నివేదిక రాయండి. (వ్యక్తిగత ప్రాజెక్టు)

2) మీ పరిసరాలలో ఉండే వివిధ జంతువుల ఆహారపు అలవాట్లను పరిశీలించి ఒక నివేదిక రాయండి. (వ్యక్తిగత ప్రాజెక్టు)

3) మీ గ్రామంలో గల ప్రత్తి రైతుల గురించిన సమాచారంను సేకరించి వారి ఆత్మహత్యలకు గల కారణాలను విశ్లేషించడం. (జట్టు ప్రాజెక్టు).

4) పరిసరాలలో లభించే వివిధ మొక్కలను పరిశీలించి మొక్కలలో గల వైవిధ్యంను అధ్యయనం చేయుట (జట్టు ప్రాజెక్టు).

### II. ప్రాజెక్టు విషయ స్వభావం ఆధారంగా :

**1) సమాచార సేకరణ ప్రాజెక్టు :** ఈ ప్రాజెక్టు విధానంలో విషయ పరిశీలన, సమాచారసేకరణ, సమాచార విశ్లేషణ, నివేదిక రూపొందించడం దీనిలో గల ప్రధాన అంశాలు.

**ఉదాహరణ :**

i) పరిసరాలలో లభించే వివిధ ఆహార పాకెట్లలలో గల ఆహార అంశాలపై అధ్యయనం.

ii) మీ సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సందర్శించి టీకాల గురించిన సమాచారం సేకరణ.

SCERT TELANGANA

**2) నిజనిర్ధారణ ప్రాజెక్టు :** విద్యార్థి తాము తెలుసుకున్న అంశాలు గురించిన వివిధ ప్రయోగాలు చేసి నిజనిర్ధారణకు రావడం ఇందులోని ప్రధాన అంశం.

**ఉదాహరణ :**

i) విద్యార్థి తను ప్రతి నిత్యం తీసుకొనే బియ్యంలో పిండి పదార్థాలు ఉన్నాయని ప్రయోగ పూర్వకంగా నిరూపించి నిర్ధారించడం.

ii) నల్లరేగడి నేలలో విత్తనాలు మంచి పెరుగుదలను కలిగి ఉంటాయని ప్రయోగ పూర్వకంగా నిరూపించి నివేదిక రాయడం.

**3) సృజనాత్మక ప్రాజెక్టులు :** ప్రత్యామ్నాయ పరికరాలను ఉపయోగించుట, నమూనాలను తయారుచేసి భావాలను స్పష్టంగా అర్థం చేసుకోవడం మొదలగు అంశాలు ఇందులో ప్రధానంగా ఉండే అంశాలు.

**ఉదాహరణ :**

i) ప్రత్యామ్నాయ స్టెతస్కోపు తయారీ విధానంపై నివేదిక.

ii) అందుబాటులో గల బెలూన్, సీసాను ఉపయోగించి ఊపిరితిత్తులు పనిచేయు విధానం తెలుపు నమూనాను తయారుచేయుట.

**4) సమస్యా పరిష్కార ప్రాజెక్టులు :** విద్యార్థి నిజ జీవితంలో ఎదురయ్యే సమస్యలు, పాఠశాల సహచరులు, ఇరుగుపొరుగు వారు, సమాజం ఎదుర్కొనే సమస్యలను అర్థం చేసుకొని వాటిని వివిధ సోపానాల ద్వారా పరిష్కరించడం ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యం.

**ఉదాహరణ :**

i) ప్రస్తుత వ్యవసాయ రంగంలో ఎదురవుతున్న వివిధ సమస్యలు – వాటి పరిష్కారాలపై అధ్యయనం.

ii) కౌమారులు ఎదుర్కొంటున్న సమస్యలు – అధిగమించే నైపుణ్యాలను గురించిన అధ్యయనం.

## III. కాల పరిమితి ఆధారంగా :

ప్రాజెక్టు నిర్వహణకు పట్టే సమయం ఆధారంగా ప్రాజెక్టులను రెండు రకాలుగా వర్గీకరించవచ్చు.

1) స్వల్పకాలిక ప్రాజెక్టులు

2) దీర్ఘకాలిక ప్రాజెక్టులు

స్వల్పకలిక ప్రాజెక్టులు అనగా తక్కువ సమయంలో అనగా ఒక వారం నుండి ఒక నెల రోజుల సమయంలో పూర్తయ్యే ప్రాజెక్టులను స్వల్పకాలిక ప్రాజెక్టులు అంటారు.

**ఉదాహరణ :**

1) వివిధ నేలల్లో చిక్కుడు విత్తనాలు మొలకెత్తే విధానం – పరిశీలన.

2) పట్టు పురుగు జీవిత చక్రంలో వివిధ దశలను పరిశీలించుట.

దీర్ఘకాలిక ప్రాజెక్టులు అనగా కనీసం సంవత్సర కాలం అంతకంటే ఎక్కువ సమయంలో పూర్తయ్యే ప్రాజెక్టులను దీర్ఘకాలిక ప్రాజెక్టులు అంటారు.

**ఉదాహరణ :**

1) సహజ ఎరువులు, రసాయనిక ఎరువులు పంటపై చూపే ప్రభావంను అధ్యయనం చేయుట.

2) మీ పరిసరాలలో గల వలస పక్షులపై అధ్యయనం.

SCERT TELANGANA

## సాధారణంగా ప్రతి ప్రాజెక్టులో తప్పనిసరిగా ఉండవలసిన అంశాలు

ప్రతి ప్రాజెక్టును తప్పనిసరిగా కొన్ని సోపానాల ద్వారా నిర్వహించవలసి ఉంటుంది. ప్రతి ప్రాజెక్టులో ప్రధానంగా లక్ష్యాలు, విషయ సేకరణ, విషయ వివరణ, పరికల్పన, విషయ విశ్లేషణ, ప్రధానంగా కనుగొన్న అంశాలు, తదుపరి సూచనలు, సలహాలు, ఉపయోగించిన వనరులు మొదలగు అంశాలు ప్రతిబింబించాలి. విషయ స్వభావాన్ని బట్టి సోపానాలలో స్వల్ప మార్పులకు అవకాశం తప్పనిసరిగా ఉంటుంది.

1) ప్రాజెక్టు పేరు / సమస్య / ప్రశ్న. (Name of the Project / Problem)

2) లక్ష్యాలు (Objectives of the Project)

3) ఎంచుకొనిన సాధనాలు / మాపనాలు (Testing Tools)

4) అధ్యయన పద్ధతి (Strategy)

5) సేకరించిన సమాచారం (Data Collection)

6) విషయ విశ్లేషణ (Data Analysis)

7) కనుగొన్న అంశాలు (Major Findings)

8) ముగింపు (Conclusion)

9) ఉపయోగించిన వనరులు (Resources) — Reference Books; Appending - Photo

SCERT TELANGANA

# ప్రాజెక్టు నివేదిక - 1

## (గ్రూపు ప్రాజెక్టు)

## (సమాచార సేకరణ ప్రాజెక్టుకు ఉదాహరణ)

### సాధారణ సమాచారం

ప్రాజెక్టు పేరు : బాహ్య లక్షణాలను పరిశీలించి వాటి ఆధారంగా మొక్కలలో వైవిధ్యాన్ని అధ్యయనం చేయడం.

బృందసభ్యులు : 1)

2)

3)

4)

5)

లక్ష్యాలు :

- పరిసరాలలో లభించే కొన్ని ఎన్నిక చేసిన మొక్కల బాహ్య లక్షణాలను పరిశీలించి తెలుసుకోవడం.
- ఆకుల నిర్మాణం ఒకే విధంగా ఉండే వాటి గురించి తెలుసుకోవడం.
- ఏఏ ఆకులకు అంచులు, ఈ నెల నిర్మాణం ఒకే విధంగా ఉంటాయో తెలుసుకోవడం.

అధ్యయన సాధనాలు : పరిశీలన

అధ్యయన పద్ధతి : మేము మా పరిసరాలలో లభించే రకరకాల మొక్కల నుండి ఒక్కొక్క ఆకును సేకరించాలి. ఆ ఆకులను ఒక దగ్గర చేర్చాం. వాటి అంచులు, ఈనెల నిర్మాణం మరియు వివిధ బాహ్యలక్షణాలను పరిశీలించాం. పరిశీలనాంశాలను నమోదు చేయడానికి ఒక పట్టిక రూపొందించుకున్నాం. పరిశీలనాంశాలు పట్టికలో నమోదుచేసి విశ్లేషించి నిర్ధారించుకోవడం జరిగింది.

SCERT TELANGANA

## సేకరించిన సమాచారం

| క్ర.సం. | మొక్క పేరు | పొడవు (సెం.మీ.) | వెడల్పు (సెం.మీ.) | రంగు | పరిమాణం | అంచు | ఈనెల నిర్మాణం |
|---|---|---|---|---|---|---|---|
| 1. | మామిడి | 16 | 3.5 | ఆకుపచ్చ | మధ్యస్థం | నునుపు | జాలాకార |
| 2. | రావి | 16 | 9 | ఆకుపచ్చ | మధ్యస్థం | అలలు, నునుపు | జాలాకార |
| 3. | జిల్లేడు | 21 | 11 | ఆకుపచ్చ | పెద్దగా | నునుపు | జాలాకార |
| 4. | జామ | 17 | 7 | ఆకుపచ్చ | మధ్యస్థం | నునుపు | జాలాకార |
| 5. | వేప | 6 | 2 | ఆకుపచ్చ | చిన్నగా | రంపపు | జాలాకార |
| 6. | గడ్డి | 3 | 0.5 | ఆకుపచ్చ | చిన్నగా | నునుపు | సమాంతర |
| 7. | అరటి | 100 | 40 | ఆకుపచ్చ | పెద్దగా | అలలు, నునుపు | సమాంతర |
| 8. | గన్నేరు | 16 | 6 | ఆకుపచ్చ | మధ్యస్థం | దంత | జాలాకార |
| 9. | తురాయి | 12 | 2 | ఆకుపచ్చ | చిన్నగా | నునుపు | జాలాకార |
| 10. | తుంగ | 70 | 1.5 | ఆకుపచ్చ | పొడవుగా | నునుపు | సమాంతర |

**విశ్లేషణ :**

- అరటి, తుంగ వంటి మొక్కల ఆకులు పొడవుగా (100, 70 సెం.మీ.) గడ్డి, వేప వంటి మొక్కల ఆకులు తక్కువ పొడవుతో (6, 3 సెం.మీ.) ఉన్నాయి.
- అరటి, జిల్లేడు, రావి వంటి మొక్కల ఆకులు బాగా వెడల్పుగా, గడ్డి, తుంగ మొక్కల ఆకులు తక్కువ వెడల్పుతో ఉన్నాయి.
- అన్ని ఆకుల రంగు ఆకుపచ్చగా ఉన్నది.
- చుట్టుపక్కల మొక్కలలో ఎక్కువ మొక్కల ఆకుల పరిమాణం మధ్యస్థంగా ఉంది.
- ఎక్కువ మొక్కల ఆకుల అంచు నునుపుగా, కొన్ని ఆకులు రంపపుటంచుతో, మరికొన్ని అలల వంటి అంచులతో ఉన్నాయి.
- జలాకార ఈనెల వ్యాపనం ఎక్కువ మొక్కలలో ఉంది. కొన్నింటిలో సమాంతర ఈనెల వ్యాపనం ఉంది.

**నిర్ధారణ :**

- మొక్కల ఆకులు కొన్నింటిలో బాగా పొడవుగా, కొన్నింటిలో తక్కువగా ఉంటాయని.
- ఆకుల వెడల్పు రకరకాలుగా ఉంటుందని.
- అన్ని ఆకుల రంగు ఆకుపచ్చగా ఉంటుందని.
- రకరకాల పరిమాణాలలో (పెద్దగా, మధ్యస్థంగా, చిన్నది) ఆకులు ఉంటాయని.
- ఆకుల అంచులు నునుపు, రంపపు, అలల వంటి రకాలుగా ఉంటాయని.
- ఆకులలో ఈనెల నిర్మాణం రెండు రకాలుగా అంటే జలాధార, సమాంతర ఈనెల వ్యాపనంగా ఉంటాయని నిర్ధారణ జరిగింది.
- వివిధ రకాల మొక్కల ఆకులను పరిశీలించినప్పుడు బాహ్య లక్షణాల ఆధారంగా అవి చాలా వైవిధ్యం కలిగి ఉంటాయని నిర్ధారణ జరిగింది.

**సూచనలు :**

- బృంద ప్రాజెక్టులో సభ్యులందరూ బాధ్యతలు పంచుకొని.
- చురుకుగా పాల్గొనవలసి ఉంటుంది.
- ప్రతి ఒక్కరి భాగస్వామ్యం నిర్ధిష్టంగా ఉండాలి.
- ప్రాజెక్టు నివేదికలోని సోపానాలు అందరూ కలిసి రూపొందించవచ్చును.
- కాని విశ్లేషణ, నిర్ధారణ అంశాలు మాత్రం వ్యక్తిగతంగా రాయాలి.
- ప్రాజెక్టు ప్రదర్శనలో అందరూ పాల్గొనాలి. ఒక్కొక్కరు తాము ఏం చేశారో ఏం గమనించారో వివరించాలి.
- ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు సేకరించిన సమాచారం, విశ్లేషణ, నిర్ధారణ ఆధారంగా ప్రశ్నించాలి – చర్చించాలి.

వనరులు :
- 6వ తరగతి సామాన్యశాస్త్రం పాఠ్యపుస్తకం.
- 9వ తరగతి జీవశాస్త్రం పాఠ్యపుస్తకం.
- ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం వృక్షశాస్త్రం పాఠ్యపుస్తకం.
- పరిసరాలలోని మొక్కలు.
- ఉపాధ్యాయులు.

అనుబంధం : వివిధ రకాల ఆకుల చిత్రాలు (విద్యార్థులు గీయాలి)



SCERT TELANGANA

# నమూనా ప్రాజెక్టు రిపోర్ట్ – 2

## (నిజ నిర్ధారణ ప్రాజెక్టుకు ఉదాహరణ)

**I. సాధారణ సమాచారం :**

| | | | |
|---|---|---|---|
| 1) | ప్రాజెక్టు పేరు | : | సాధారణంగా ఇంట్లో వాడే వివిధ పదార్థాల PH విలువ ఆధారంగా ఆమ్లాలో, క్షారాలో తటస్థ పదార్థాలో తెలుసుకొనుట. |
| 2) | తరగతి | : | 9వ |
| 3) | విషయం | : | జీవశాస్త్రం |
| 4) | గ్రూపు నాయకుల పేరు | : | |
| 5) | గ్రూపు సభ్యుల పేర్లు | : | i)<br>ii)<br>iii)<br>iv)<br>v) |
| 6) | మార్గదర్శకుల పేరు | : | |

* **పరిచయము :**

మనం ప్రతిరోజు నిత్య జీవితంలో వివిధ రకాల పదార్థాలను ఉపయోగిస్తున్నాము. వాటిలో కొన్ని పదార్థాలు రుచికి పుల్లగాను, మరికొన్ని పదార్థాలు తియ్యగా, మరికొన్ని పదార్థాలు చేదుగా ఉంటాయి. చాలా వరకు ఆహార పదార్థాలను వివిధ రూపాలలోకి మార్చి ఆహారంగా తీసుకుంటాము. కొన్ని రకాల పదార్థాలను సహజ స్థితిలోనే తీసుకుంటాము. మనం వంటింట్లో వాడే పదార్థాల వివిధ రుచులకు వాటి యొక్క PH విలువకు గల సంబంధాన్ని తెలియజేస్తుంది.

* **ప్రాజెక్టు లక్ష్యాలు :**

- వంటింటి ఆహార పదార్థాలలో ఆమ్ల, క్షార, తటస్థ / లవణ లక్షణాలు తెలుసుకోవడం.
- ఆమ్ల లక్షణాలు గల్గిన పదార్థాలను గుర్తించడం.
- క్షార లక్షణాలను కలిగిన పదార్థాలను గుర్తించడం.
- మన ఇంటిలో ఉపయోగించే వివిధ రకాల లవణ పదార్థాలను తెలుసుకోవడం.

* **ఎంచుకొనే సాధనాలు / మాపనాలు : ప్రయోగనిర్వహణ**

* **అధ్యయన పద్ధతి :**

- మొదటగా మా వంటింట్లో వాడే ఆహార పదార్థాలను కొంచెం కొంచెంగా తీసుకున్నాను. వానిని మా ఉపాధ్యాయులు ఇచ్చిన PH పేపర్‌తో PH ద్రావణం (Universal Solution) తో పరీక్షించాను.



SCERT TELANGANA

- ప్రయోగం తరువాత పేపర్ / ద్రావణం రంగు మార్పునుబట్టి PH స్కేలు సహాయంతో వాటిని ఆమ్లాలు, క్షారాలు లేదా లవణాలు / తటస్థ పదార్థాలుగా గుర్తించాను.
- తదుపరి సాధారణంగా ఇంట్లో ఉండే, నిత్యం వాడే ఇతర పదార్థాలను పరీక్షించి వాటి PH విలువలను తెలుసుకోవడం జరిగింది.
- పరిశీలించిన సమాచారంను ఒక పట్టిక రూపంలో రాయడం జరిగింది. ఆపై విశ్లేషించడం జరిగినది.

**సమాచార పట్టిక :**

| క్రమ సంఖ్య | పరీక్షించిన / ఎంచుకున్న పదార్థం | PH విలువ | లక్షణం | వివరాలు / ప్రత్యేకతలు |
|---|---|---|---|---|
| 1. | నిమ్మరసం | 2.2 | ఆమ్లం | |
| 2. | కాఫీ | 4.8 | ఆమ్లం | |
| 3. | అప్పుడే పిండిన గేదె పాలు | 6.0 | బలహీన ఆమ్లం | |
| 4. | బట్టల సోడా | 12.6 | బలమైన క్షారం | |
| 5. | క్యారెట్ రసం | 5.5 | ఆమ్లం | |
| 6. | అరటి పండు | 6.2 | బలహీన ఆమ్లం | |
| 7. | టమాట | 3.5 | ఆమ్లం | |
| 8. | షాంపూ | 11.8 | బలమైన క్షారం | |
| 9. | స్నానపు సబ్బు | 10.5 | బలమైన క్షారం | |
| 10. | టూత్ పేస్ట్ | 9.2 | క్షారం | |
| 11. | ఉప్పు | 7.0 | తటస్థం / లవణం | |
| 12. | స్వచ్ఛమైన నీరు | 7.0 | తటస్థం / లవణం | |
| 13. | కుళాయి నీరు | 8.1 | క్షారం | |
| 14. | పచ్చి పులుసు | 3.2 | ఆమ్లం | |
| 15. | 'జెలుసిల్' అంటాసిడ్ | 8.5 | క్షారం | |

SCERT TELANGANA

* **కనుగొన్న అంశాలు (Major Findings) :**

    - పై వాటిలో నిమ్మ రసం, కాఫీ, అప్పుడే పిండిన గేదె పాలు, టమాట రసం, పచ్చిపులుసు, క్యారట్ రసం, అరటి పండు రసం మొదలగునవి PH విలువ 7 కన్నా తక్కువ ఉండటాన్ని గమనించాము.
    - బట్టల సోడా, షాంపు, టూత్ పేస్ట్, కుళాయినీరు మొదలగునవి PH విలువ 7 కన్నా ఎక్కువ కలిగి ఉండటాన్ని గమనించాము.
    - స్వచ్ఛమైన నీరు, ఉప్పు లాంటి పదార్థాలు PH 7.0 కలిగి ఉండటాన్ని గమనించాను.
    - PH విలువ 7 కన్నా తక్కువ ఉన్న పదార్థాలు రుచికి పుల్లగా ఉండటాన్ని, PH విలువ 7 కన్నా ఎక్కువ ఉన్న పదార్థాలు రుచికి చేదుగా ఉండటాన్ని గమనించాను.

* **ముగింపు (Conclusion) :**

    - సాధారణంగా మన వంటింట్లో రకరకాల ఆహార పదార్థాలను ఉపయోగిస్తాము. వాటిలో కొన్ని ఆమ్ల లక్షణాలు, కొన్ని క్షార లక్షణాలు మరికొన్ని తటస్థ / లవణ లక్షణాలు గల పదార్థాలుంటాయని తెలిసినది.

* **వనరులు (Resources) :**

    - 7వ తరగతి సామాన్యశాస్త్రం పాఠ్యపుస్తకం.
    - 10వ తరగతి భౌతిక రసాయనశాస్త్రం పాఠ్యపుస్తకం.

* **అనుబంధము (Appendix) - చిత్రాలు**

    - PH పేపర్
    - PH స్కేలు
    - పట్టిక
    - పరీక్షించే పదార్థాలు

SCERT TELANGANA

# IV. దృష్టాంతాలు (Exemplars)

## దృష్టాంతం-1

### నిత్యజీవిత పరిశీలనల ఆధారంగా పదార్థాలను విద్యుత్ వాహకాలు, విద్యుత్ బంధకాలు అని వర్గీకరించవచ్చు

**పరిచయం :**

పదార్థాల నిర్మాణం, లక్షణాలు, పనితీరు ఆధారంగా పదార్థాలను వర్గీకరించే నైపుణ్యాన్ని విద్యార్థులలో పెంపొందించడం కోసం ఈ అభ్యసన అనుభవాల ఉదాహరణను రూపొందించడం జరిగింది. పదార్థాలను పరిశీలించడం ద్వారా వర్గీకరించడం అనేది ఒక ముఖ్యమైన ప్రక్రియా నైపుణ్యం. దీని ద్వారా విషయావగాహన కలుగుతుంది. ఈ ఉదాహరణనందు విద్యార్థుల అభ్యసన అనుభవాలకు అధిక ప్రాధాన్యతనిచ్చి ఉపాధ్యాయులను కేవలం సహాయకారిగా ఉంచడం జరిగింది. తద్వారా విద్యార్థులు స్వయంగా ప్రయోగాలు నిర్వహించి, నిత్యజీవితంలో ఉపయోగించే పదార్థాలలో ఏఏ పదార్థాలు తమగుండా విద్యుత్‌ను ప్రవహింపజేస్తాయో, ఏఏ పదార్థాలు తమగుండా విద్యుత్‌ను ప్రసరింపనీయవో తెలుసుకునేందుకు అవకాశం కల్పించబడింది. నిత్యజీవితంలోని వివిధ సందర్భాలలో స్వీయ అభ్యసనం కొరకు ఈ ఉదాహరణ విద్యార్థులకు సహాయపడతాయి.

**ఆశించిన అభ్యసన ఫలితాలు :**

పదార్థాల యొక్క నిర్మాణము మరియు పనితీరు ఆధారంగా వాటిని విద్యుత్ వాహకాలు, బంధకాలుగా వర్గీకరించగలరు.

**విద్యార్థులకు ఉండవలసిన పూర్వభావనలు :**

1) వాహక తీగలన్నీ రబ్బరు లేదా ప్లాస్టిక్ తొడుగును కలిగి ఉంటాయని విద్యార్థులకు తెలుసు.

2) ఇలా విద్యుత్ బంధకపు తొడుగును కలిగి ఉన్న వాహక తీగలు ఉపయోగించినప్పుడు విద్యుత్ ఘాతము (షాక్) కలుగదని విద్యార్థులకు తెలుసు.

**ఉపాధ్యాయుల ముందస్తు ప్రణాళిక :**

1) తలపిన్ను, పిన్నీసు, పెన్సిల్, గుండుసూది, రబ్బరు, ప్లాస్టిక్ స్కేల్, అగ్గిపుల్ల, గాజు చేతి గాజులు, లోహపు చేతి గాజులు, పేపర్ క్లిప్ వంటి వివిధ వస్తువులను సేకరించుకుని రమ్మని ఉపాధ్యాయులు విద్యార్థులకు సూచనలు ఇవ్వాలి.

2) పిల్లలకు సులభంగా లభించని బల్బ్, విద్యుత్ ఘటం (సెల్), వాహక తీగలు మొదలగు వస్తువులను ఉపాధ్యాయులు సంసిద్ధపరచాలి.

**విద్యార్థుల అభ్యసన అనుభవాలు :**

తరగతి గదిలో అభ్యసన వాతావరణం నెలకొల్పటానికి, క్రింద సూచించబడినటువంటి ప్రశ్నల ద్వారా ఉపాధ్యాయులు, విద్యార్థులతో చర్చను ప్రారంభిస్తారు.

1) విద్యుత్ సాధనాలను బాగుచేసేటప్పుడు విద్యుత్ పనివారు ఏమి జాగ్రత్తలు తీసుకుంటారు?

ఈ ప్రశ్నకు సమాధానంగా విద్యుత్ పనివారు తమ కాళ్ళకు రబ్బరు చెప్పులు వేసుకోవటం లేదా చేతులకు రబ్బరు గ్లౌజులు ధరించటం వంటి జాగ్రత్తలు పాటిస్తారని విద్యార్థులు చెప్తారు.

2) విద్యుత్ పరికరాలతో పనిచేసేటప్పుడు రబ్బరు చెప్పులు లేదా రబ్బరు గ్లౌజులు మనం ధరించకపోతే ఏమి జరుగుతుంది? అని ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రశ్నిస్తారు.



SCERT TELANGANA

అలా ధరించకపోతే మనకు విద్యుత్ ఘాతం సంభవిస్తుందని కొందరు పిల్లలు సమాధానమిస్తారు.

3) విద్యుత్ ఘాతాన్ని నివారించే ఇతర పదార్థాలు మీకేమైనా తెలుసా?

4) విద్యుత్ ఘాతాన్ని నివారించే పదార్థాలేవో మనం ఎలా గుర్తించాలి?

### కృత్యనిర్వహణ ప్రణాళిక :

విద్యుత్ ఘాతాన్ని నివారించగలిగే పదార్థాలేవో మనం ఎలా గుర్తిస్తాం? అనే ప్రశ్నతో ఉపాధ్యాయులు చర్చను ప్రారంభిస్తారు.

1) పదార్థాల విద్యుత్ స్వభావాన్ని గుర్తించాలంటే మనం ఏమి చేయాలి?

2) మనకు ఏఏ పదార్థాలు, పరికరాలు కావాలి?

3) ప్రయోగ పూర్వకంగా తెలుసుకోవాలంటే విద్యుత్ ప్రవాహం కొరకు వలయాన్ని ఎలా ఏర్పరచాలి?

వంటి ప్రశ్నలతో విద్యార్థులను ఆలోచింపజేయాలి. అదే విధంగా విద్యార్థులకు కలిగిన సందేహాలను తరగతి గదిలో అడగమని అవకాశం కల్పించాలి.

4-5 విద్యార్థులతో గ్రూపులను ఏర్పరచి వారు సేకరించిన వస్తువులతోపాటు వారికి కావలసిన ఇతర వస్తువులు, పరికరాలను ఉపాధ్యాయులు అందించి గ్రూపులలో కృత్యాన్ని నిర్వహించటానికి తగు సూచనలు ఇవ్వాలి.

### కృత్య నిర్వహణ :

- మొదటగా అన్ని గ్రూపులలో విద్యార్థులు విద్యుత్ వలయాన్ని ఏర్పాటుచేసి అందులో విద్యుత్ ప్రవహిస్తుందో లేదో పరీక్షిస్తారు.
- తమకు ఇచ్చిన వివిధ పదార్థాలను ఒక్కొక్కటిగా వలయంలో ఉంచుతూ విద్యుత్ ప్రవహిస్తుందా లేదా పరిశీలిస్తారు.
- ఇచ్చిన పదార్థాలలో కొన్ని వలయాన్ని పూర్తిచేసి విద్యుత్‌ను ప్రవహింపచేశాయని విద్యార్థులు గుర్తిస్తారు.
- కృత్యంలో విద్యార్థులు పరిశీలించిన అంశాలను తమకు అనుగుణంగా నోటుబుక్‌లో రాసుకునేందుకు ఉపాధ్యాయులు స్వేచ్ఛనివ్వాలి.
- కొందరు విద్యార్థులు పదార్థాల జాబితాను పట్టిక రూపంలో రాసి '✓', 'x' వంటి చిహ్నాలను వాడవచ్చు. మరికొందరు వస్తువుల బొమ్మలు గీసి వివరాలను నమోదు చేయవచ్చు. ఈ విధంగా పిల్లలు ఏ రూపంలో పరిశీలనాంశాలను నమోదు చేసినా ఉపాధ్యాయులు అందులోని భావనలకే ప్రాధాన్యం ఇవ్వాలి.




ఉదాహరణ-1

| పదార్థం | బల్బు వెలిగిందా? అవును / కాదు |
|---|---|
| | |

ఉదాహరణ-2

SCERT TELANGANA

## పరిశీలనాంశాల విశ్లేషణ :

ప్రతి గ్రూపు సభ్యులు వారి పరిశీలనాంశాలను వ్యక్తపరుస్తుంటే ఇతర గ్రూపు సభ్యులు తమ పరిశీలనాంశాలతో వాటిని పోల్చుకుని సరిచూసుకుంటారు.

అన్ని గ్రూపులు ప్రదర్శన ఇచ్చాక పరిశీలనాంశాలను సాధారణీకరించి తిరిగి నమోదు చేస్తారు. ఏఏ పదార్థాలు తమగుండా విద్యుత్‌ను ప్రసరింపజేశాయి? ఏఏ పదార్థాలు తమగుండా విద్యుత్‌ను ప్రవహింపనీయలేదు? అనేవి విడివిడిగా రాసి ఉంచుతారు.

ఉపాధ్యాయులు విద్యార్థులను ఇప్పటివరకు మీరు వివిధ పదార్థాల విద్యుత్ స్వభావాన్ని పరిశీలించారు కదా! మరి ఆ పదార్థాలను రెండు గ్రూపులుగా ఎలా విభజిస్తారు అని అడుగుతారు.

దానికి సమాధానంగా విద్యార్థులు విద్యుత్‌ని తమగుండా ప్రసరింపచేసే పదార్థాలు, విద్యుత్‌ను తమగుండా ప్రసరింపనీయని పదార్థాలు అనే రెండు గ్రూపులుగా విభజించి పట్టిక రూపొందిస్తాము అని తెలియజేస్తారు.

| విద్యుత్‌ను తమగుండా ప్రసరింపచేసే పదార్థాలు | విద్యుత్‌ను తమగుండా ప్రసరింపజేయని పదార్థాలు |
|---|---|
| | |

తదుపరి విద్యుత్‌ను తమగుండా ప్రసరింపజేసే పదార్థాలు, ప్రసరింపనీయని పదార్థాలకు మీరు పేర్లు నిర్ణయించగలరా? అని విద్యార్థులతో ఉపాధ్యాయులు చర్చించి శాస్త్రీయంగా విద్యుత్ తమగుండా ప్రసరింపజేసే పదార్థాలను 'విద్యుత్ వాహకాలు' అని, విద్యుత్‌ను తమగుండా ప్రసరింపనీయని పదార్థాలను 'విద్యుత్ బంధకాలు' అని పిలుస్తామని తెలియజేస్తారు.

## విద్యార్థుల స్వీయ మూల్యాంకనం :

కృత్య నిర్వహణ సమయంలో విద్యార్థులు స్వీయ మూల్యాంకనం కొరకు తయారుచేసిన జాబితాను ఉపయోగిస్తూ, సేకరించిన పదార్థాలు, కృత్య నిర్వహణ విధానం, పరిశీలించిన అంశాలు మొ॥ వాటిని తామే స్వయంగా మూల్యాంకనం చేసుకుంటారు.

**ఉదాహరణ :**

| | బల్బు వెలిగిందా? అవును / కాదు |
|---|---|
| సేకరించిన పదార్థాలు | i) సేకరించిన పదార్థాలు సరైన రీతిలో ఉన్నాయా? |
| | ii) సేకరించిన పదార్థాలు తుప్పు పట్టి ఉన్నాయా? |
| విద్యుత్ వలయం అమర్చడం | iii) విద్యుత్ వలయాన్ని సరిగ్గా ఏర్పాటు చేశారా? |
| | iv) విద్యుత్ వలయంలో వివిధ పరికరాలను, పరిశీలన పదార్థాలను సరిగ్గా అమర్చారా? |
| ఫలితం | v) విద్యుత్ వలయం సరిగ్గా పనిచేస్తుందా? |
| | vi) పరిశీలనాంశాలను పట్టిక రూపంలో నమోదు చేశారా? |

SCERT TELANGANA

**ఉపాధ్యాయ మూల్యాంకనం :**

విద్యార్థులు నిర్వహించే స్వీయ మూల్యాంకనంతో పాటుగా ఉపాధ్యాయులు కింద తెలిపినటువంటి కొన్ని ప్రశ్నలు రూపొందించుకుని వాటిలో కొన్ని / అన్ని ఉపయోగించి విద్యార్థులను మూల్యాంకనం చేయవచ్చు.

**ప్రశ్నలు :**

1) రాగి / వెండి వాహక తీగలపై రబ్బరు తొడుగు ఎందుకు అమరుస్తారు?

2) వాహక తీగలపై రబ్బరు తొడుగు లేకపోతే ఏమి జరుగుతుంది?

3) విద్యుత్ స్తంభాలపై ఏఏ పదార్థాలను విద్యుత్ బంధకాలుగా ఉపయోగిస్తారు?

4) మీ ఇంటిలో ఏఏ పదార్థాలను విద్యుత్ బంధకాలుగా ఉపయోగిస్తారు?

**మూల్యాంకన ప్రశ్నలు :**

1) పటాన్ని పరిశీలించండి. ( )




వలయాన్ని మూసి వలయంలో బల్బు వెలిగే విధంగా చేయాలంటే (వలయంలో విద్యుత్ ప్రవహింపజేయాలంటే) A, B ల మధ్య కింద తెలిపిన ఏ పదార్థాన్ని అమర్చాలి?

ఎ) రబ్బరు బ్యాండు బి) ఇనుప మొల (మేకు) సి) గాజు ముక్క డి) ప్లాస్టిక్ పెన్ను

2) ఇచ్చిన పదార్థాల జాబితాలో విద్యుత్ వాహకాలు ( )

1) రబ్బరు బి) ప్లాస్టిక్ సి) గాజు డి) ఇనుము ఇ) రాగి

ఎ) 1, 2, 3 బి) 2, 3 సి) 4, 5 డి) పైవన్నీ

SCERT TELANGANA

# దృష్టాంతం-2

**వివిధ రకాల ఆహార పదార్థాలలో ఎలాంటి దినుసులు ఉంటాయో తెలుసుకోవడానికి ప్రశ్నించగలరు. ప్రశ్నలకు సమాధానం తెలుసుకోవడానికిగాను సులభమైన పరిశోధనలు, కృత్యాలు, ప్రయోగాలు చేయగలరు.**

### పరిచయం

ఇది ఒక అభ్యసన ఫలితానికి ఉదాహరణ. దీని ద్వారా విద్యార్థులు ఆహారంలోని దినుసులను గురించి ప్రత్యక్ష అనుభవం ద్వారా జ్ఞాన నిర్మాణం చేసుకుంటారు. ఈ అభ్యసనం కృత్యాలు, ప్రయోగాలు చేయడం, క్షేత్ర పరిశీలనకు దారితీస్తుంది. ఈ అభ్యసన అనుభవంలో ప్రశ్నించడం, పరికల్పన పరిశీలన, నమోదు, విశ్లేషణ మరియు నిర్ధారణలు అనే ప్రక్రియ నైపుణ్యాలను ఉపయోగిస్తారు. వీటి ద్వారా విద్యార్థి కేంద్రీకృత అభ్యసనం జరుగుతుంది. ఉపాధ్యాయులు, సాకర్యకర్త మరియు సహ అభ్యాసకులుగా ఉంటారు. ఈ జ్ఞానం విద్యార్థుల నిజజీవిత అనుభవంలో ఉపయోగపడుతుంది.

### ఆశించిన అభ్యసన ఫలితాలు :

- వివిధ రకాల ఆహారాలలోని దినుసుల గురించి ప్రశ్నించగలరు.
- ఆహార పదార్థాలలోని దినుసుల నిర్ధారణకు వివిధ కృత్యాలు నిర్వహించగలరు.
- కృత్యాల నిర్వహణ సమయంలో పరిశీలనాంశాల ఆధారంగా ప్రశ్నించగలరు.

### విద్యార్థులకు ఉండవలసిన పూర్వభావనలు :

- ప్రతి రోజూ వివిధ రకాల పదార్థాలను ఆహారంగా తీసుకొంటామని అవగాహన కలిగి ఉంటారు.
- శాఖాహారం, మాంసాహారం మరియు చిరుతిండి గురించి అవగాహన కలిగి ఉంటారు.
- మొక్కలలోని ఆహారంగా తినదగు భాగాల గురించి అవగాహన కలిగి ఉంటారు.
- జంతువుల నుండి లభించే ఆహార పదార్థాల గురించి అవగాహన కలిగి ఉంటారు.

### ఉపాధ్యాయుల ముందస్తు ప్రణాళిక :

- ఉపాధ్యాయులు విద్యార్థులచే వివిధ రకాల ఆహార పదార్థాలు అనగా బియ్యం, పప్పు, కూరగాయలు, ఆకుకూరలు, ఏవేని పండ్లు, నూనె మరియు కొన్ని సుగంధ ద్రవ్యాలు, కూరలలో వేసే కొన్ని దినుసులు తెప్పించాలి. కొన్ని ఉపాధ్యాయులు తేవాలి.
- వాటిని ప్రదర్శనకు వీలుగా సిద్ధంగా ఉంచుకోవాలి.

### విద్యార్థుల అభ్యసన అనుభవాలు :

ఈ క్రింది ప్రశ్నల ద్వారా ఉపాధ్యాయులు విద్యార్థులతో చర్చను ప్రారంభిస్తారు.

- మీకు ఇష్టమైన ఆహారం ఏది?
- మీకు ఇష్టమైన ఆహారంలో ఏఏ దినుసులు ఉంటాయో తెలుసా?
- మీకు ఇష్టమైన ఆహారం తయారు కావడానికి గల దినుసులు ఎక్కడ నుండి (మొక్కలు, జంతువులు, ఇతరాలు) వస్తాయో మీకు తెలుసా?
- మీకు ఇష్టమైన కూర తయారుచేయడానికి ఏమేం దినుసులు కావాలి?

SCERT TELANGANA

**కృత్య నిర్వహణ ప్రణాళిక :**

- విద్యార్థులను గ్రూప్‌లుగా విభజించాలి.
- ప్రతి గ్రూప్‌లో 3-5 విద్యార్థులు ఉండేలా చూసుకోవాలి.
- ప్రతి గ్రూప్ విద్యార్థుల వద్ద వారు సేకరించిన వివిధ రకాల ఆహారపదార్థాలు దినుసులు ఉండేలా చూసుకోవాలి.
- స్వీయ మదింపు కోసం రూబ్రిక్ తయారుచేసి ఉండాలి.

**బోధనాభ్యసన కృత్యాలు - నిర్వహణ :**

- ప్రతి రోజు తినే ఆహార పదార్థాలను జట్టుగా చర్చింపజేయుట.

  ప్రశ్నలు : - ఈ రోజు టిఫిన్ ఏం తిన్నావు?
  - రాత్రి ఏం తిన్నావు?
  - ఏది బాగుంది?
  - ఎందుకు బాగుంది?
  - నీకు ఏ కూర అంటే ఇష్టం? ఇదే ఎందుకిష్టం?
- వ్యక్తిగతంగా ఇష్టమైన ఆహార పదార్థాలను గుర్తించి వాటి వివరాలను పట్టికలో నమోదుచేయించుట.
- విద్యార్థులు తెచ్చిన ఆహార పదార్థాలను పట్టికలో నమోదుచేయించి, వాటిని ఏఏ సందర్భాలలో వాడతారో చర్చింపజేయుట.
- తమకు ఇష్టమైన ఆహార పదార్థాల తయారీలో వాడే దినుసులను పట్టికలో రాసి, వాటిని ఏ విధంగా పొందవచ్చో చర్చింపజేయుట.

  ప్రశ్నలు : పచ్చడి / చికెన్ బిర్యాని తయారీలో వాడే దినుసులేవి?
- బిర్యానీ తయారీలో, పచ్చళ్ళ తయారీలో వాడే దినుసుల గురించి చర్చింపజేయుట.
- మొక్కల నుండి మరియు జంతువుల నుండి లభించే ఆహార పదార్థాల పట్టికను రూపొందింపజేస్తూ చర్చింపజేయుట.
- వివిధ ప్రాంతాలలో పండే పంటలకు అక్కడి ప్రజల ఆహారపు అలవాట్లకు గల సంబంధం గురించి చర్చించుట.
- మధ్యాహ్న భోజనంలో వండే ఆహార పదార్థాలు తయారుచేసే విధానం, వాటిలో ఉండే దినుసులను గురించి చర్చించి, నివేదిక రాయించుట.
- వీటిలో తరచుగా తినేవి, అప్పుడప్పుడు తినేవాటిని గుర్తించుట.
- వివిధ గ్రూప్‌లో చర్చించిన వాటిని మిగతా గ్రూప్‌ల వారితో చర్చింపజేసి నిర్ధారణకు రావడం, నమోదు చేయించుట, వాటిపై ఉపాధ్యాయుల ప్రశ్నలకు సమాధానాలు చెప్పించటం.



SCERT TELANGANA

**విద్యార్థుల స్వీయ మూల్యాంకనం :**

- కృత్యాల అనంతరం విద్యార్థుల స్వీయ మదింపుకు అవకాశం ఇవ్వాలి.
- ఉపాధ్యాయులు విద్యార్థులచే ఆహారపదార్థాలను ఎలా విభజింపవచ్చో ప్రశ్నించాలి, వేరు చేయించాలి.
- విద్యార్థులు వివిధ ఆహార పదార్థాలను వాటిలోని దినుసుల (మొక్కలు నుండి వచ్చేవి, జంతువుల నుండి వచ్చేవి, ఇతరాలు) ఆధారంగా విభజిస్తారు.

| ఆహార అంశాలు / దినుసులు | మొక్కలు / జంతువులు / ఇతరాలు | మొక్క / జంతువు / ఇతరాలు పేరు | మొక్కల నుండి అయితే మొక్క భాగం |
|---|---|---|---|
| | | | |
| | | | |
| | | | |
| | | | |

**ఉపాధ్యాయ మూల్యాంకనం :**

- పాయసం తయారీలో వాడే దినుసులకు, కూరలో వాడే దినుసులకు ఏమి తేడా ఉంది?

**మూల్యాంకన ప్రశ్నలు :**

1)  వీటిని ఏమంటారు?

ఎ) ఆహారధాన్యాలు    బి) సుగంధ ద్రవ్యాలు    సి) కూరగాయలు    డి) ఏవీ కాదు

2) చూడగానే నోరూరే ఆహారపదార్థాలు ఏవి?

1) బిర్యాని    2) ఐస్‌క్రీమ్    3) బత్తాయిరసం    4) ఆకుకూర

ఎ) 1, 4    బి) 1, 3    సి) 3, 2    డి) 1, 2

SCERT TELANGANA

# దృష్టాంతం-3

పరిసరాలలో లభించే వనరులను ఉపయోగించుకుని "మానవ విసర్జక వ్యవస్థ" నమూనాను తయారుచేయడము మరియు దాని పని విధానాన్ని వివరించడము.

## పరిచయం :

నమూనాలను తయారుచేయడం మరియు వాటి పని విధానాన్ని వివరించడం ద్వారా ఉపాధ్యాయులు / విద్యార్థులు విషయ భావనలను సమర్థవంతంగా వ్యక్తపరచగలుగుతారు. జీవశాస్త్ర బోధనాభ్యసన ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించటంలో నమూనాల తయారీ మరియు వాటి వినియోగము అనేవి ముఖ్యమైన వాటిల్లో ఒకటిగా చెప్పవచ్చు. ప్రత్యక్ష అనుభవాలు కల్పించలేని కొన్ని జీవశాస్త్ర భావనలను నమూనాల ద్వారా కల్పించవచ్చు. ఈ నమూనాలు తయారుచేయడంవల్ల విద్యార్థులు భావి శాస్త్రవేత్తలు, ఆవిష్కరణకర్తలుగా మారే అవకాశం ఉంది. నమూనాల తయారీవల్ల విద్యార్థుల్లో పరిశీలన, వివేచనాత్మక ఆలోచన, సమర్థవంతమైన వనరుల వినియోగం, పరస్పర సహాయ సహకారం, కొలవడం, వివరణ, విశ్లేషణ, భావనల వ్యవస్థీకరణ, జ్ఞాన నిర్మాణం చేసుకోవడం సృజనాత్మకత వంటి లక్షణాలు పెంపొందుతాయి. కావున విద్యార్థుల్లో నమూనా తయారీ విధానం మరియు పని విధానం వివరించేలా ఆసక్తిని కల్గించాలి. ఉదాహరణకి మానవ విసర్జన వ్యవస్థ నమూనా తయారీ మరియు దాని పని విధానం గురించి వివరణ అనే అంశం తీసుకుందాం.

మానవ విసర్జన వ్యవస్థ యొక్క ముఖ్యవిధి రక్తంలోని వ్యర్థాలను వేరుచేసి దేహం నుండి బయటకు పంపించడం. వ్యర్థాలను వేరుచేయడానికి వ్యవస్థలో ఏఏ భాగాలున్నాయి, వ్యర్థాల రవాణా, విసర్జనకు ఉపయోగపడే భాగాలేమిటో గుర్తింపచేసి, ఆయా భాగాలు నమూనాలో ప్రతిబింబించేలా నమూనా తయారుచేయాలి. నమూనాలో వాడబడే వస్తువులు అందుబాటులో ఉన్న పరిసరాల్లోంచి (తక్కువ ఖర్చు లేదా వ్యర్థాలను) ఎంపిక చేసుకోవాలి. ఆ వస్తువులను సరైన రీతిలో అమర్చి నమూనా తయారుచేసి, పని విధానంను వివరించాలి.

## ఆశించిన అభ్యసన ఫలితాలు :

- విద్యార్థులు విసర్జన వ్యవస్థ నమూనా తయారీకి కావలసిన పరికరాలు మరియు పదార్థాలను అందుబాటులో ఉన్న వనరుల నుండి సేకరిస్తారు.
- వ్యర్థాలను అర్థవంతంగా మార్చగల వస్తువులను సేకరించడం లేదా తక్కువ ఖర్చుతో కూడిన పదార్థాల / వస్తువుల సేకరణ చేస్తారు.
- అభ్యాసకులు పరికరాలను తగురీతిలో అమర్చి నమూనాను సమర్ధవంతంగా రూపొందించగలుగుతారు.
- నమూనా పనివిధానాన్ని పరిశీలించడము, లోపాలను గుర్తించడము, చర్చించడము, సవరించడము మొ॥ లక్షణాలు పెంపొందించుకుంటారు.
- నమూనా పని విధానాన్ని వివరిస్తారు.
- నమూనా తయారీ ఎలా చేయాలి? ఎలా వివరించాలో ప్రణాళిక రచన చేసుకుంటారు.
- ప్రకృతి వనరుల వినియోగం సమర్ధవంతంగా చేస్తారు.
- వ్యర్థాలను / వస్తువులను వినియోగించుటలో సృజనాత్మకతను వ్యక్తం చేస్తారు.

## విద్యార్థులలో పూర్వభావనలు :

- వడపోత కాగితము నీటిలో కరగని రంగు మరియు లవణాలను వడబోస్తుందనే జ్ఞానాన్ని కల్గిఉంటారు.

SCERT TELANGANA

- పత్ర రంధ్ర నమూనా తయారుచేసినప్పుడు చిక్కుడు గింజ రూపంలో ఉన్న వస్తువులను నమూనా తయారికి వాడినట్లు గుర్తుకు చేసుకుంటారు.
- వాటర్ ఫిల్టర్ నిర్మాణంపై అవగాహన కల్గి ఉంటారు.
- ఇంట్లో నీటి సరఫరా అంటే మోటర్ నుండి ట్యాంక్‌కి, ట్యాంక్ నుండి నల్లాల ద్వారా వాడకానికి నీటిని అందించడానికి పైపుల ద్వారా జరిగే రవాణా పట్ల అవగాహన కల్గిఉంటారు.

**ఉపాధ్యాయుల ముందస్తు ప్రణాళిక :**

- విద్యార్థుల సామర్థ్యాలను దృష్టిలో ఉంచుకుని ఒక్కో గ్రూపులో 5 గురు విద్యార్థులు ఉండేలా గ్రూపులు చేయడం.
- గ్రూపు సభ్యులను అందుబాటులో ఉన్న పరిసరాల్లోంచి అవసరమైన వస్తువులను సేకరింపచేసేలా సూచనలు రాసుకోవడము.
- ఎవరెవరు ఏ వస్తువులు సేకరించాలో బాధ్యతలు అప్పగించడం.
- విసర్జన వ్యవస్థ నిర్మాణం, పని విధానంపై అవగాహన కల్పించడానికి వీడియోని సిద్ధంచేసుకోవడం.
- నమూనా తయారీలో అందరు విద్యార్థులను భాగస్వాములుగా చేసేలా బాధ్యతలను రూపొందించడం.
- నమూనా తయారీ మరియు దాని పనివిధానాన్ని వివరించేలా విద్యార్థులను ప్రోత్సహించడానికి కొన్ని సూచనలు రాసుకోవడం.
- నమూనా తయారీకి ప్రేరేపించడానికి విద్యార్థులను కొన్ని ప్రశ్నలను అడిగి ప్రశ్నావళిని రూపొందించుకోవడము.

**విద్యార్థుల అభ్యసన అనుభవాలు :**

విద్యార్థులలో అభ్యసన అనుభవాలను పెంపొందించుటకు ఉపాధ్యాయులు మొదటగా విద్యార్థుల్లో ఆసక్తి పెంపొందించే వీడియోను చూపిస్తారు. ఈ వీడియో ద్వారా విద్యార్థులు విసర్జన వ్యవస్థ నిర్మాణము మరియు అది పనిచేయు విధానంను సమర్థవంతంగా అవగాహన చేసుకుంటారు. నమూనా తయారీకి అవసరమయ్యే జ్ఞానాన్ని అందించేదిగా ఈ వీడియో ఉంటుంది. వీడియోలో గమనించిన అంశాలపై విద్యార్థులు చర్చించేలా చేస్తారు. వారికి కల్గిన సందేహాలను నివృత్తి చేస్తారు.

అభ్యసన అనుభవాలను పెంపొందించుటలో భాగంగా అడగబోయే ప్రశ్నలు :

- మూత్రపిండాల ఆకారం ఏమిటి?

  – చిక్కుడు గింజ ఆకారములో ఉంటాయి.
- మూత్రపిండాల ముఖ్య విధి ఏమిటి?

  – రక్తంలోని వ్యర్థాలను వడబోయడము.
- మీ పరిసరాల్లో మూత్రపిండాలుగా వినియోగించడానికి ఉపయోగపడే వస్తువులు ఏముంటాయి?

  – ప్లాస్టిక్ బాటిల్స్, చైనాక్లే, పేపర్, చార్ట్, బంకమట్టి
- మీ నమూనాలో రక్తంగా, దానిలో మలినాలుగా ఏ పదార్థాలను ఎంచుకుంటారు?

  – నీరు, కుంకుమ, పసుపు రంగు, రంపపు పొట్టు మొ॥వి.
- వ్యర్థాలను వడబోయడానికి ఏఏ పదార్థాలను వాడతారు?

  – ఫిల్టర్ పేపర్, పత్తి

SCERT TELANGANA

- ఫిల్టర్ పేపర్ మరియు కాటన్‌ను ఎలా ఉపయోగిస్తారు?

  – ఫిల్టర్ పేపర్స్ మధ్యలో కాటన్‌ను ఉంచి వడబోయడం.

- వడబోయబడినది ప్రయాణింపచేయడానికి ఏం వాడతారు?

  – సెలైన్‌పైప్స్, లెవల్‌పైప్స్

- ఈ పైప్స్‌ను వేటికి కనెక్ట్ చేసారు?

  – మూత్రాశయంలాగా వినియోగించబోయే బాటిల్ / పౌచ్‌కి.

ఈ ప్రశ్నలన్నింటికి సమాధానాలను విద్యార్థులచే చెప్పించడము అలాగే తెలియని విషయాలను వారికి తెలియచెప్పడం ద్వారా నమూనా తయారు చేయగలం అనే భావన వారిలో కలుగుతుంది.

## నమూనా తయారీ ప్రణాళిక :

ప్రతి జట్టులో ఐదుగురు విద్యార్థులు ఉండేలా విద్యార్థులను జట్లుగా విభజించాలి. నమూనా తయారీకి కావలసిన వస్తువుల సేకరణపై విద్యార్థులు చర్చించుకోవాలి. నమూనా తయారు చేయునప్పుడు పాటించబోయే సూచనలపై చర్చించాలి.

## నమూనా తయారీ :

విద్యార్థులు వారు సేకరించిన వస్తువులను సరైన రీతిలో అమర్చడానికి జట్టులో చర్చిస్తారు. ప్రతి జట్టు వారు సేకరించిన వస్తువులను నమూనా తయారీకి వినియోగిస్తారు. మూత్రపిండాలుగా చూపడానికి ఏ వస్తువులు ఉపయోగపడతాయో పరిశీలిస్తారు లేదా ఉన్న వస్తువులనే మూత్ర పిండ ఆకారంలోకి మార్చుతారు. మూత్రపిండంలో ఫిల్టర్ పేపర్స్ అడుగునపెట్టి మధ్యలో కాటన్‌ను పెట్టి ఆపైన ఫిల్టర్ పేపర్‌ను ఉంచాలి. సేకరించిన పైపులలో ఏవి ఈ మూత్ర పిండాలకు సరిపోతాయో చూసుకుని అమర్చుతారు. ఈ పైపుల్లో పసుపులో ముంచిన కాటన్‌ను ఉంచడంవల్ల వడబోసిన పదార్థానికి పసుపురంగు వస్తుంది. అమర్చిన పైపులను చివరగా మరొక బాటిల్ లేదా పౌచ్ / సంచి లాంటి నిర్మాణంలోకి అమర్చుతారు.

విద్యార్థులు వారు సేకరించిన వస్తువులతో మూత్రపిండ వ్యవస్థ నమూనా పూర్తి అయిన తర్వాత వాటి పని విధానాన్ని పరిశీలించడానికి రంపపుపొట్టు, రంగు కలిపిన నీటిని నమూనా మూత్రపిండాల్లోంచి వడబోస్తారు. మూత్రపిండాల్లోని ఫిల్టర్ పేపర్ మరియు కాటన్ ఆ నీటిని వడబోస్తాయి. వారు పరిశీలించిన విషయాలను నమోదుచేస్తారు.

**నమూనా చిత్రము**



**నమూనా తయారీ మరియు పని విధానంపై విశ్లేషణ :**

ప్రతి జట్టు సభ్యులు వారు తయారుచేసిన నమూనా మరియు దాని పని విధానంను ఇతర జట్టు సభ్యులతో చర్చిస్తారు. ఏ జట్టు వారైనా తాము చేసిన నమూనా సరిగా పనిచేయకపోతే కారణాలను అన్వేషిస్తారు. ఇతర జట్టు సభ్యులతో చర్చిస్తారు. అవసరమైతే ఉపాధ్యాయుల సలహా తీసుకుంటారు.

ఏ జట్టు సమర్థవంతంగా నమూనా తయారు చేయగలిగింది, ఎవరు తయారుచేసిన నమూనా సరిగ్గా పనిచేస్తున్నదో పరిశీలిస్తారు, చర్చిస్తారు, అభినందిస్తారు.

**స్వీయ మూల్యాంకనము :**

ఉపాధ్యాయులు అభ్యాసకులను స్వీయ మూల్యాంకనం చేసుకొనుటకు ప్రోత్సహిస్తారు.

నమూనా తయారుచేయడం పూర్తి అయిన తర్వాత దాని పని విధానాన్ని ఇతర జట్టు సభ్యులతో అభిప్రాయాల ఆధారంగా చేసుకుని స్వీయ మూల్యాంకనం చేసుకుంటారు. దీనివల్ల భవిష్యత్‌లో తయారుచేయబోయే నమూనాల తయారీలో లోపాలు తలెత్తకుండా చూసుకుంటారు.

**చెక్‌లిస్ట్**

| క్రమ సంఖ్య | అంశము | మొక్క / జంతువు / ఇతరం పేరు | అవును / కాదు |
|---|---|---|---|
| 1 | పదార్థాల మరియు వస్తువుల సేకరణ | • పర్యావరణ హితమైనవి మరియు నమూనాకి తగిన వస్తువుల / పదార్థాల సేకరణ జరిగింది. | |
| 2 | వస్తువుల అమరిక | • సరైన రీతిలో అమర్చడం జరిగింది. | |
| 3 | పదార్థాల వినియోగము | • సక్రమంగా జరిగింది. | |
| 4 | నమూనా పవి విధానం | • పదార్థంలోని / నీరులోని వ్యర్థాలను చక్కగా వేరు చేయగల్గింది. | |
| 5 | నమూనా పని విధానం వివరణ | • వివరణ అర్థవంతంగా ఉంది. | |

**అభ్యాసకుల అభ్యసనంపై మూల్యాంకనము :**

ఉపాధ్యాయులు విద్యార్థుల అభ్యసనము మూల్యాంకనం చేయడానికి రేటింగ్ స్కేల్ మరియు ప్రశ్నలను ఈ క్రింది విధంగా ఉపయోగిస్తారు.

| క్రమ సంఖ్య | అంశాలు | 4 పాయింట్లు | 3 పాయింట్లు | 2 పాయింట్లు | 1 పాయింటు |
|---|---|---|---|---|---|
| 1 | ప్రణాళిక | సంపూర్ణమైన ప్రణాళిక | కొన్ని వివరణలు లోపించటం | ఎక్కువ వివరణలు లోపించడం | అసంపూర్ణం |
| 2 | పదార్థాల / వస్తువుల సేకరణ | సరైన ఆకారం, తగు నిష్పత్తిలో ఉన్న వస్తువుల సేకరణ | కొన్ని వస్తువుల సేకరణ లోపం | ఎక్కువ వస్తువుల సేకరణ లోపం | వస్తువులు సేకరించలేదు |



SCERT TELANGANA

| క్రమ సంఖ్య | అంశాలు | 4 పాయింట్లు | 3 పాయింట్లు | 2 పాయింట్లు | 1 పాయింటు |
|---|---|---|---|---|---|
| 3 | పదార్థాల ఉపయోగము | సమర్థవంతము | కొన్ని పొరపాట్లు | ఎక్కువ పొరపాట్లు జరిగినవి | అసమర్థ వినియోగము |
| 4 | నమూనా పనితీరు | ఏ ఆటంకం లేదు | కొన్ని ఆటంకాలు | ఎక్కువ ఆటంకాలు | పూర్తిగా విఫలం |
| 5 | వివరణ | అర్థవంతమైన వివరణ | కొంత వివరణ లోపం | ఎక్కువ వివరణల లోపం | అసంపూర్ణమైన వివరణ |

**ప్రశ్నలు :**

1) నమూనా తయారీకి ఇంకా ఏవైనా ప్రత్యామ్నాయ పరికరాలను / పదార్థాలను ఉపయోగించవచ్చా? అవి ఏవి?
2) నమూనా తయారీ దాని పనివిధానంపై మీ ప్రతిస్పందనలు ఏవి?
3) భవిష్యత్‌లో నూతన వస్తువుల తయారీ మరియు ఆవిష్కరణలకు ఈ నమూనా తయారీ ఏ విధంగా ఉపయోగపడుతుంది.
4) నిత్య జీవితంలో ఈ నమూనా తయారీ నైపుణ్యాలను ఎక్కడ వినియోగించుకుంటావు?

**మూల్యాంకన ప్రశ్నలు :**




1) ఈ విసర్జక వ్యవస్థ నమూనాలో వాడబడిన ఫిల్టర్ పేపర్ మరియు కాటన్‌ను మానవ మూత్రపిండంలో ఏ నిర్మాణంతో పోల్చవచ్చు. (    )

ఎ) వృక్కవల్కలం  బి) వృక్కద్రోణి  సి) నెఫ్రాన్  డి) మూత్రనాళాలు



2) ఈ నమూనా ఏ వ్యవస్థకి సంబంధించినది. (    )

ఎ) జీర్ణ వ్యవస్థ  బి) విసర్జన వ్యవస్థ  సి) శ్వాస వ్యవస్థ  డి) ప్రసరణ వ్యవస్థ

SCERT TELANGANA

3)  ఈ విసర్జన వ్యవస్థ నమూనా సరిగ్గా పనిచేయడంలేదు కారణం ఏమి కావచ్చు? ( )

(వ్యర్థాలతో కూడిన నీటిని వడబోయడంలేదు)

i) అమర్చిన పైపులలో ఏదైనా అడ్డుపడటం.

ii) పైన మూత్రపిండాలుగా అమర్చిన బాటిల్ అడుగున ఏదైనా అడ్డుపడి ఉండుట.

iii) ఫిల్టర్ పేపర్ మరియు కాటన్ వడబోయడానికి అనువుగా ఉండుట.

iv) అమర్చిన పైపులలో ఏ అడ్డులేకపోవడం.

ఎ) i, iii బి) i, ii, iii సి) ii, iii, iv డి) i, ii, iv

